RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY

నిజం మా నైజం

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com

ఎడిటర్ : చింతల రామకృష్ణ   సంపుటి : 13   సంచిక : 147   శుక్రవారం, సెప్టెంబర్ 26 2025,   పేజీలు - 8   వెల : 3/-




## ఎవరైనా ఆడబిడ్డల జోలికి వచ్చారో
# సీఎం డెడ్లీ వార్నింగ్



**అమరావతి, సెప్టెంబర్ 25:** శాంతిభద్రతలు, సోషల్ మీడియా అంశాలపై శాసనసభలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగం కొనసా గుతోంది. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచా రాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత పాలకుల హయాంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని.. కూటమి అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఒక్కో వ్యవస్థనూ సరిదిద్దుకుంటూ వస్తున్నామన్నారు. నేరస్థులకు అండగా ఉండే రాజకీయ నేతలను తాను ఇంత వరకూ చూడలేదని. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తులను బయటపెట్టాలని. వారి ముసుగు తీస్తే ప్రజలే అర్థం చేసుకుంటారని తెలిపార ువాటి పట్ల కఠినంగానే.వాహనాలకు సంబం ధించి నిబంధనల ఉల్లంఘనలపై కఠినంగానే ఉంటామని తేల్చిచెప్పారు. ప్రస్తుతం టెక్నాలజీ ఫ్రాడ్స్, సైబర్ క్రైమ్స్ పెరుగుతు న్నాయని.. నిద్ర లేచినప్పటి నుంచి నిద్ర పోయే వరకూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పేటియం బ్యాచ్‌లు పెద్ద ఎత్తున ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని... అది ఫేక్ అని మనమే చెప్పుకునే పరిస్థితులు ఉన్నాయన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ఇప్పుడు మరోలా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.ఇదే ప్రత్యక్ష ఉదాహరణ..వివేకా హత్య కేసు ఘటన జరిగినప్పుడు క్రైమ్ సీన్‌లో శంకరయ్య ఉన్నా రని. వివేకా హత్య కేసులో ముఖ్యమంత్రిగా తననూ ఏమార్చారన్నారు. గుండెపోటు కాదు గొడ్డలి పోటు అని తేలిందని... అక్కడున్న రక్తాన్ని శుభ్రం చేశారని తెలిపారు. ఏమీ తెలియని వారిలా అమాయకంగా వచ్చి స్టేట్ మెంట్ ఇచ్చారని.. ఫేక్ రాజకీయాలకు ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని సీఎం చెప్పుకొచ్చారు. రాజకీయ పరంగా చాలా మందిని ఎదుర్కొన్న తాను ఇప్పుడు వస్తోందన్నారు.'శంకరయ్య ఒక సీఎంకు నోటీసులు పంపించటం అంటే ఎంత ధైర్యం చేసి ఉండాలి. నేరం జరిగినప్పుడు సీన్ ఆఫ్ అఫెన్సులో సీఐగా విధులు నిర్వహించి నేరం జరిగిన ప్రాంతాన్ని రక్షించాలి. క్రిమిన ల్స్‌తో కలిసి పోయి ముఖ్యమంత్రికే నోటీసు పంపించే స్థాయికి శంకరయ్య చేరుకున్నారు. పొగాకు రైతుల్ని పరామర్శించడానికి వెళ్లి సినిమా డైలాగులు చెప్తారా?' అంటూ ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# కాంగ్రెస్ పాలనలో ప్రజలపై పన్నుల భారం



**న్యూ ఢిల్లీ :** జీఎస్టీ రేట్ల తగ్గింపు అంశంపై కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రజలను తప్పుదారి పట్టించాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. టూత్‌పేస్ట్ నుంచి ట్రాక్టర్ల వరకు ప్రతి వస్తువు ధరలపై పన్నుభారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వాల హయాంలో పన్ను దోపిడీ జరిగిందన్న ఆయన.. భారీ పన్నులతో ప్రజలపై భారం మోపారని మండిపడ్డారు. ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజుల కిందట జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయని, ఇది నిర్మాణాత్మక మార్పుగా పేర్కొన్నారు. ఇవి భారతదేశ వృద్ధి కథకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని తెలిపారు. ఈ సంస్కరణలు జీఎస్టీ నమోదును సులభతరం చేస్తాయని.. పన్ను వివాదాలను తగ్గిస్తాయన్నారు. ఎంఎస్ఎంఈలకు రిటర్న్లను వేగవంతం చేస్తాయని.. ప్రతి రంగానికి ప్రయోజనం చేకూరుస్తాయన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు దేశ ప్రజలను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నిస్తాయన్నారు.2014కి ముందు అధికారంలో ఉన్న కాంగ్రెస్, మిత్రపక్షాలు తమ ప్రభుత్వ వైఫల్యాలను దాచడానికి ప్రజలకు అబద్ధాలు చెబుతున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో పన్నుల ద్వారా భారీ దోపిడీ జరిగిందని.. దోచుకున్న డబ్బును మరింత దోచుకున్నారని.. దేశంలోని సామాన్య పౌరుడు పన్ను భారంతో ఇబ్బందిపడ్డాడని ప్రధాని పేర్కొన్నారు. తన ప్రభుత్వం పన్నులను గణనీయంగా తగ్గించిందని, ద్రవ్యోల్బణాన్ని అరికట్టిందని, ప్రజల ఆదాయంతో పాటు పొదుపును పెంచిందన్నారు. రూ.12లక్షల వరకు ఆదాయాన్ని పన్ను నుంచి మినహాయించడం ద్వారా కొత్త జీఎస్టీ సంస్కర ణలను అమలు చేయడం ద్వారా పౌరులు ఈ ఏడాది రూ.2.5లక్షల కోట్లు ఆదా చేస్తార న్నారు. దేశం జరుపుకుంటోందన్నారు. 2014కి ముందు అధిక పన్ను భారం వ్యాపార ఖర్చులు, గృహ బడ్జెట్‌ను నిర్వహించడం కష్టతరం చేసిందని.. 2014కి ముందు రూ.1000 రేటు ఉన్న చొక్కాపై రూ.170 పన్ను విధించారన్నారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చాకి ఈ పన్ను రూ.50కి తగ్గిందన్నారు. సెప్టెంబర్ 22న అమలులోకి వచ్చిన సంస్కరణలతో అదే రూ.1000 విలువైన షర్ట్‌పై జీఎస్టీ రూ.35 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. 2014లో టూత్‌పేస్ట్, షాంపూ, హెయిర్ ఆయిల్, షేవింగ్ క్రీమ్ వంటి ముఖ్యమైన వస్తువులపై రూ.100 ఖర్చు చేస్తే రూ.31 పన్ను విధించారని, బిల్లు రూ.131 పెరిగిందని ఆరోపించారు. 2017లో జీఎస్టీ అమలులోకి వచ్చిన తర్వాత రూ.100 విలువైన వస్తువు ధర రూ.118కి తగ్గిందని, అంటే రూ.13 ఆదా అవుతుందని.. ఇటీవలి జీఎస్టీ సంస్కరణల తర్వాత ఈ ఖర్చు రూ.105కి తగ్గిందని, ఫలితంగా 2014 ముందు రేట్లతో పోలిస్తే ప్రజలకు మొత్తం రూ.26 ఆదా అవుతుందన్నారు. 2014లో నిత్యావసరాల కోసం ఏడాదికి రూ.లక్ష ఖర్చు చేసే కుటుంబం రూ.20వేల నుంచి రూ.25వేల వరకు పన్నులు చెల్లించాల్సి ఉంటుందని.. జీఎస్టీ సంస్కరణల తర్వాత రూ.5వేల నుంచి రూ.6వేలు మాత్ర మే చెల్లిస్తుందన్నారు. 2014కి ముందు ట్రాక్టర్ కొనుగోలు చేసేం దుకు రూ.70వేల కంటే ఎక్కువగా పన్ను చెల్లించేదని.. ఇప్పుడు అదే ట్రాక్టర్‌పై రూ.30వేల మాత్రమే ఖర్చు అవుతుందని. రూ.40వేల కంటే ఎక్కువగానే ఆదా అవుతుందని ప్రధాని పేర్కొన్నా రు. కాంగ్రెస్ పాలన నాటి రోజుల పోలిస్తే ప్రస్తుతం స్కూటర్ల ధరలు రూ.8వేల నుంచి రూ.9వేలు తగ్గుతాయన్నారు. సంస్కర ణల పేద, మధ్య తరగతుల వారందరికీ జీఎస్టీ సంస్కరణలతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రధాని వివరించారు.

# స్థానిక ఎన్నిక కాంగ్రెస్ కన్ఫ్యూజన్‌లో ఉంది



**సిద్దిపేట, సెప్టెంబరు 25:** స్థానిక సంస్థల ఎన్నిక పై కాంగ్రెస్ ప్రభుత్వం దోబూచులాడుతో ందని బీజేపీ మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధ వనేని రఘునందన్ రావువిమర్శించారు. 20ు ెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఏం చేయాలో అర్థం కానీ కన్ఫ్యూజన్‌లో ఉందని ఎద్దేవా చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసమర ్థతను, అవినీతిని, కుటుంబ పాలనను ఎండగడు తామని కాంగ్రెస్ చెప్పి అధికారంలోకి వచ్చిం దని.. కానీ ఏం చేస్తోందని ప్రశ్నల వర్షం కురిు ించారు. లక్ష కోట్లు కేసీఆర్ కుటుంబం నుంచి కక్కించి పేద ప్రజలకు అందిస్తామని కాంగ్రెస్ చెప్పలేదా అని ప్రశ్నించారు. నేడు డబ్బులు లేవని సంక్షేమ పథకాలు ఇవ్వలేని దుస్థితికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేరిందని ఆరోపించారు. పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో దోసుకున్న సొమ్ముతో కొందరు ఆగడం లేదని మండిపడ్డా రు ఎంపీ రఘునందన్ రావు.బీఆర్ఎస్ నేతలు మీడియాను మేనేజ్ చేసి నోటికి వచ్చింది మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. సిద్దిపేట జిల్లా బీజేపీ కార్యాలయంలో పండిట్ దీన్‌దయా ల్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో రఘునందన్ రావు మాట్లాడారు. వర్షాలు బాగా కురిశాయని.. ఒక దశలో వానలు ఆగాలని అన్నదాతలు కోరుతు న్నారని చెప్పుకొచ్చారు. ప్రకృతి, పర్యావరణం ప్రకోపిస్తోందని తెలిపారు. మనుషుల ప్రవర్తన మారి మంచి బుద్ధి ప్రసాదించాలని నవరాత్రుల సందర్భంగా కనక దుర్గమ్మను కోరుకున్నానని పేర్కొన్నారు. దేశంలో జాతీయ రహదారులు తప్పా మిగతా రహదారులపై కనీసం కారు వెళ్లే పరిస్థితి లేదని తెలిపారు ఎంపీ రఘునందన్ రావు.నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల రోడ్లు గుంతల మయంగా మారాయని వెల్లడించారు. దసరా సెలవులను ఉపాధ్యా యులు రద్దు చేసుకొని ఉద్యోగం చేయాలనే విధంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎందుకు ఒత్తిడి చేస్తోందని ప్రశ్నించారు. దసరా సెలవుల కోసం ఊరు వెళ్లిన ఉపాధ్యాయులను ఉద్యోగం చేయా లని ఎందుకు అధికారులు కోరుతున్నారని నిలదీశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోందని.. ఇప్పటికీ కూడా అందుకు సంబంధించిన జీవో ఎందుకు పాస్ చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ జీవోపై ఎవరూ కోర్టుకి వెళ్తారో తెల్వని పరిస్థితిలో ఉద్యోగులను దసరా సెలవుల్లో కూడా పని చేయించడం సరికాదని చెప్పుకొచ్చారు. దసరా సెలవుల్లో కూడా ఉద్యోగులతో ప్రభుత్వం పని చేయిస్తోందని.. ఈ ఆలోచనను విరమించుకోవాలని కోరారు.

## వెనుకబడిన వర్గాల కోసం
# 'మోస్ట్ బ్యాక్‌వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో'



**బిహార్:** అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోస్ట్ బ్యాక్?వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో విడుదల చేశారు. వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడం, వారి భాగస్వా మ్యాన్ని పెంచడమే దీని ఉద్దేశమని పేర్కొ న్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు.'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది. కాంగ్రెస్ మాత్రం వెనుకబడిన, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు పూర్తి హక్కులు కల్పించడంలో కట్టుబడి ఉంది. బిహార్‌లో వెనుకబడిన వర్గాలను బలోపేతం చేసి, వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి మేం ఈ మేనిఫెస్టో తీసుకొస్తున్నాం. ఈ వర్గాల ప్రగతికి విద్యే అత్యుత్తమ మార్గం. అందుకే విద్యా రంగంలో వారికి మరింత అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నాం' అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు.ప్రైవేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు : రాహుల్ గాంధీఇకపై ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఎస్‌సీ/ఎస్‌టీ/ఓబీసీ/ఈబీసీ పిల్లలకు కేటాయి స్తాం. నియామకాలలో జరిగే అన్యాయ పద్ధతు లను రద్దు చేస్తాం ఇది కేవలం విద్య గురించే కాదు. వెనుకబడిన వర్గాల సమానత్వం, గౌరవ ం కోసం వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం 10 తీర్మానాలు చదివి వినిపించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే తప్పకుండా ఈ హామీలను నేరవేరుస్తామని చెప్పారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం నిర్వహించిన కులగణన ప్రకారం, బిహార్? 36శాతంమంది ఈబీసీలు ఉన్నార ని అన్నారు.

# హైదరాబాద్ వాసులకు అలర్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మరికాసేపట్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలంగాణ వెదర్‌మ్యాన్ హెచ్చరించా రు.సాయంత్రం నగర వ్యాప్తంగా మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉందని పేర్కొన్నారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిం చారు. ఇక వికారాబాద్, సంగారెడ్డి, నారాయ ణపేట, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్క ర్నూల్, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాబోయే 2 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించారు. ఈ జిల్లాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## నితిన్ గడ్కరీతో కిషన్ రెడ్డి భేటీ
# ఆ అంశంపై కీలక చర్చలు



**ఢిల్లీ:** కేంద్ర రోడ్డు, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యంలో ఆయనతో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, రహదారుల నిర్మాణంపై చర్చించినట్లు చెప్పారు. తెలం గాణలో 33 జిల్లాల రహదారులను జాతీయ రహదారులకు అనుసంధానం చేసే విధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి పేర్కొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ రహదారుల నిర్మాణంలో రోడ్డు సేఫ్టీ ప్రధాన భూమిక పోషిస్తుందని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధికి జాతీయ రహద ారుల పాత్ర కీలకంగా ఉంటుం దని వివరిం చారు.విజయవాడ, బెంగుళూరు, నాగపూర్, బాంబే వంటి అన్ని రాష్ట్రాలకు అద్భుతంగా జాతీయ రహదారులు ఏర్పాటు చేశారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారుల ఏర్పాటు ద్వారా వెనుకబ డిన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నా యని తెలిపారు. సెంట్రల్ రోడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ ఆధ్వర్యంలో 34 ప్రాజెక్టులు నిర్వహిస్తున్న ట్లు చెప్పారు. 422 కిలోమీటర్ల రోడ్లను రూ.868 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట ్టనున్నట్లు వివరించారు.సిరోంచ టు మహదేవ్ పూర్ సెక్షన్ నేషనల్ హైవేను 17 కిలోమీట ర్లలో రూ.163 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపడుతు న్నామని పేర్కొన్నారు. గౌరెల్లి టు వలిగొండ హైవేను 42 కిలోమీటర్లకు రూ.690.33 కోట్లతో నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. 4 లైన్ల హైవే నిర్మాణం నల్గొండ టౌన్ నుంచి నకిరేకల్ టు నాగార్జున సాగర్ వరకు 14 కిలోమీటర్ల మేర రూ. 516.17 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఐకానిక్ బ్రిడ్జి (కృష్ణానది సోమశిల)13.4 కిలోమీటర్లను రూ. 436 కోట్ల వ్యయంతో చేపడుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.

# ఆయన సేవలు చిరస్మరణీయం



**కర్నూలు :** కర్నూలులోని హోటల్ మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పండిట్ దీన దయాల్ ఉపాధ్యాయ 109 వ జయంతి వేడుకల్లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీరాష్ట్ర నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా నాయకులు రామకృష్ణ, రామస్వామి, విట్టా రమేష్, పురుషోత్తం రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మురళి, మహిళా నాయకురాలు గీతా మాధురి పాల్గొన్నారు. ఆ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే దీన దయాల్ ఉపాధ్యాయ ఈ లోకాన్నివిడిచినప్పటికీ ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని చెప్పారు.దేశ రాజకీయ నాయకుల్లో ఆయన అరుదైన వ్యక్తిత్వం కలవారని వివరించారు. అలాంటి వ్యక్తుల జీవిత చరిత్రలను తెలుసుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని వివరించారు. ప్రతి ఒక్కరు దేశానికి సేవ చేసిన మహనీయుల జీవిత చరిత్రలపై అవగాహన పెంచుకోవాలని, అప్పుడే మనం కూడా సేవ చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. తాను ఎంతో మంది ప్రధాన మంత్రులతో నేరుగా కలుసుకున్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ(తో తాను కలిసినప్పుడు ఆయన అరుదైన వ్యక్తిత్వాన్నిగమనించానని చెప్పారు .ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మిగతా ప్రధాన మంత్రులకు భిన్నంగా అన్ని రంగాల్లో అవగాహన కలిగి ఉంటారని చెప్పారు. తాము ఎంపీగా ఉన్నప్పుడు ఎన్నోసార్లు ఆయనతో ముఖాముఖి() సమావేశం అయ్యానని, ఆయన ఎంతో విలువైన సలహాలు ఇస్తారని చెప్పారు .వెంకటేశ్వర స్వామినీ దర్శించుకున్నప్పుడు ఎలాంటి అనుభూతికి గురవుతామో అలాంటి అనుభూతి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కలిసినప్పుడు పొందుతామని వివరించారు. శానికి మంచి జరిగినప్పుడు ఆయన ఎంత మంచిగా ఉంటారో.. దేశానికి ఎవరైనా హాని తల పెడితే అంతే భయంకరంగా స్పందిస్తారని చెప్పారు. అన్నివర్గాల ప్రజలతో ప్రధానమంత్రి

# కొత్త మద్యం షాపులకు నోటిఫికేషన్



**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** తెలంగాణలో కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదలైంది. (శుక్రవారం) నుంచి అక్టో బర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించను న్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణాలు కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. అలాగే టెండర్ ఫీజును రూ.3 లక్షలుగా నిర్ణయి ంచారు. గతంలో టెండర్ ఫీజు రూ.2లక్షలు ఉండగా.. ఇప్పుడు ఒక లక్ష అదనంగా పెంచుతూ మూడు లక్షలుగా తేల్చారు. అలాగే ఫీజు మొత్తాన్ని ఒకేసారి కాకుండా ఆరు విడతలుగా చెల్లించే వెసులుబాటు కల్పించారు.ఇక ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్ గడువు నవంబర్ 30తో ముగియనుంది. అలాగే ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు మద్యం దుకాణాలు పొందడానికి అనర్హులుగా పరిగణించబడతారు. రాష్ట్రంలోని 2,620 మద్యంగౌడ్‌లకు 15 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు ఉంటాయి.

# నాలుగవ రోజు శ్రీ శివానంద గౌరీ దేవి అమ్మవారు గా దర్శనమిచ్చారు



**కూకట్ పల్లీ సెప్టెంబర్ 25 (వాస్తవ తెలంగాణ )** విజయదశమి మహోత్సవంలో భాగంగా నాలుగవ రోజు గురువారం శ్రీ శివానంద గౌరీ దేవి అమ్మవారు గా దర్శనం ఇచ్చారు. శివానంద గౌరీ అంటే ఇటు శివ స్వరూపంలో ఐశ్వర్యాన్ని ఇస్తూ గౌరీస్వరూపంలో ముత్తయిదువులందరికి కూడా సౌభాగ్యాన్ని ఇచ్చేటువంటి అమ్మవారు. ఈ అమ్మవారు శివ నృత్య రూపంలో శివానంద గౌరీగా మనకు దర్శనమిస్తున్నది. అమ్మవారిని దర్శించినట్లయితే సౌభాగ్యము ఐశ్వర్యము కలుగుతుంది. కావున ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి మరియు లీడర్ కొలన్ నరసింహారెడ్డి ధర్మపత్ని పద్మమ్మ ప్రజలందరికీ సౌభాగ్యం ఐశ్వర్యం కలగాలని కోరుకుంటూ నిజాంపేట్ లో వెలసినటువంటి పురాతనమైనటువంటి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం నందు గౌరీ పాశపతి చండీ హోమంలో పాల్గొని అమ్మవారిని ఆరాధించారు. ఓ పక్క ప్రసాదాలతో మంగళ తోరణాలతో మంగళ వాయిద్యాలతో అమ్మవారి యొక్క విజయదశమి అంగరంగ వైభవంగా జరిపారు. ఈ కార్యక్రమంలో కొలన్ భద్రారెడ్డి ,బొర్రా అశోక్,విష్ణువర్ధన్ రెడ్డి, ప్రేమ్ కుమార్, యాదిలాల్ గ్రామ పెద్దలు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ అన్నపూర్ణ దేవి అమ్మవారిని దర్శించుకూన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లీ సెప్టెంబర్ 25 (వాస్తవ తెలంగాణ)** కూకట్‌పల్లి లో ని శ్రీ శ్రీ శ్రీ సప్తమాతృకాసాహిత పోచమ్మ దేవాలయంలో (ఏడు గుడిల పోచమ్మలయం) శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాల సందర్భంగా గురువారం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.ఈ సందర్భంగా శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారముతో దర్శనమిచ్చిన అమ్మవారిని వారు దర్శించుకుని, అనంతరం నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు.దేవి శక్తి ఆధారంగా సృష్టి, స్థితి, లయలు జరుగుతాయి. శరన్నవరాత్రులు ఆధ్యాత్మిక చైతన్యానికి ప్రతీక. సమాజంలో ఐక్యత, సానుభూతి పెంపొందించడంలో ఇలాంటి ఉత్సవాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి అని భక్తులకు అన్న సమారాధనలో భాగంగా సేవ చేశారు.

# కనక దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**130 సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలని తెలుగు తల్లి నగర్ లో సేవాలాల్ భవన్లో దేవీ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారి మండపానికి జిహెచ్ఎంసి 130డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ మరియు 129 డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు తీసుకునీ అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తారా సింగ్, ముకుంద రావు, తాటి రవి కుమార్, జయ, సంగీత, రత్న ,సంధ్య, కవిత,అనిత, మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ భవన్ బతుకమ్మ సంబరాల్లో నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి, వాస్తవ తెలంగాణ న్యూస్:** గాంధీ భవన్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి.బతుకమ్మ సంబరాల్లో పాల్గొని మహిళా నాయకుల తో కలిసి బతుకమ్మ ఆడిన నిర్మలా జగ్గారెడ్డిఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ కు మాత్రమే స్వంతమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నదని ఆమె పేర్కొన్నారు.మహిళలందరూ బతుకమ్మ పండుగ ను సంతోషంగా జరుపుకోవాలని ఆకాక్షించారు.

# త్రిశూల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన బతుకమ్మ వేడుకలు.

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**

తెలంగాణ సంప్రదాయ పండుగ అయిన బతుకమ్మ పండుగ వేడుకలలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 డివిజన్ పద్మనగర్ ఫేస్- 2 లో రోడ్ నెంబర్ 21 లో త్రిశూల్ యూత్ అసోసియేషన్ మరియు గౌతమి ఆధ్వర్యంలో మూడు రోజుల నుండిబతుకమ్మ పండుగ వేడుకలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు.రంగురంగుల పూల బతుకమ్మలు, వాటి చుట్టూ తిరుగుతూ ఆడిన కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో కాలనీ మొత్తం పండుగ వాతావరణం ఏర్పడింది. మహిళలు చిన్నారులు వివిధ రకాల పువ్వులతో బతుకమ్మలను ఎంతో అందంగా తయారు చేశారు. ముఖ్యంగా మహిళలు కోలాటం ఆడుతూ సందడి చేశారు. డి జే బాక్స్ లతో బతుకమ్మ పాటలు ఏర్పాటుచేసి చిన్నారులు డాన్సులతో అలరించారు. ప్రతి



సంవత్సరం ఎంతో ఘనంగా మన తెలంగాణ సంప్రదాయ ప్రకారంగా బతుకమ్మ పండుగను ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అదేవిధంగా ఈ సంవత్సరం కూడా బతుకమ్మ కార్యక్రమాన్ని కాలనీ సభ్యుల సహాయ సహకారాలతో ఎంతో ఘనంగా నిర్వహించామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ



కార్యక్రమంలో హేమ శ్రావణి శిరీష మమత ప్రసన్న లక్ష్మీ మాలతి అరుణ సరిత గౌతమి జాను యాదమ్మ మరియు కాలనీవాసులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ కార్పొరేషన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం: బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**

గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్లు, కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంజీరా నీటి నిర్వహణ, బిల్లులు, వీధి దీపాల నిర్వహణ, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజ్, చెరువుల అభివృద్ధి, వర్షపు నీటి కాలనీలలో నిలిచిపోవడం, నత్త నడకన సాగుతున్న బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మెల్యే అధికారులతో సమీక్షించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత పదకొండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ డివిజన్లు, కాలనీలలో సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, మంజీరా నీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటుతో పాటు చెరువుల పునరుద్దరణకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ ప్రాంతాలను అభివృద్ధి పరుస్తున్నారు. బాచుపల్లి ఫ్లై ఓవర్ పనులను త్వరితగతిన పూర్తిచేసి ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



అంతేకాక మౌలిక వసతుల కల్పనలో భాగంగా టెండర్లు పూర్తయిన పనులను త్వరగా ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. చెరువులు, పార్కుల సుందరీకరణ. చెరువుల సుందరీకరణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని ఎనిమిది చెరువులకు 22 కోట్లు, ఐదు పార్కుల అభివృద్ధికి 10 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని ఈ పనులను త్వరితగతిన ప్రారంభించాలి.స్మశాన వాటికల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలునిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని స్మశాన వాటికల



అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పరచాలి.దోమల నివారణ.నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలోని అన్నీ డివిజన్లలో పెరుగుతున్న దోమల వ్యాప్తిని నివారించేందుకు ఫాగింగ్ ను విధిగా నిర్వహించాలి.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ, ఎమ్మార్వో పూల్ సింగ్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపనకు చేసిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు**

(కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 120 గజాల కాలనీ దుల్లపల్లిలో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని గత నెల సంప్రది ంచగా వారి సమ్యసపై స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా రోడ్డు కొరకు రూ.12,00,000 లక్షల రూపాయలు మంజూరు చేయించారు, శుక్రవారం రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథు లుగా పాల్గొన్నా నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి



ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివ కుమార్ గౌడ్ , పాక్స్



చైర్మన్ గారిశే రాజు , పాక్స్ డైరెక్టర్ దప్పు నరేంద్ర ,ప్రసాద్, నాగరాజ్ యాద వ్, మోహన్ రావు, శివాజీ, పూర్ణచందర్ రావు, గోపాల్ రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు

# బహదురుపల్లి ఎస్సి బస్తి లో అంబెడ్కర్ భవనానికి మరమత్తుల పనుల గురించి అధికారులతో మాట్లాడిన

**- నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని బహదురుపల్లి ఎస్సి బస్తి లో అంబెడ్కర్ భవనం శిథిలవైన సందర్భంగా కిందటి వారం కుత్బుల్లాపూర్



నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి దృష్టికి తీసుకురాగా శుక్రవారం ఎస్సి కాలనీ లోని భవనాన్ని సందర్శించి సదురు అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరలో మరమత్తులు చేయాలనీ తెలిపారు. అనంతరం బస్తిలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక కాలనీ వాసులు విన్నవించగా సానుకూలంగా స్పందించి పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో



అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుడ్డు నర్సింగరావు, జనరల్ సెక్రెటరీ కొమ్ము బిక్షపతి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగభూషణం, శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, కృష్ణమూర్తి రంగారావు, వేణు ,14 వ వార్డు అధ్యక్షులు దుడ్డు రాహుల్, కొమ్ము శ్రీరాములు, బైండ్ల ఈశ్వర్, బండ శ్రీనివాస్, బండ వెంకటయ్య, దుడ్డు ప్రభు కుమార్, దుడ్డు కిషన్ పాల్గొన్నారు .

# క్రీడాకారులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్

**- దక్షిణాది క్రీడా పోటీలకు హాజరవుతున్న క్రీడాకారులకు 70 వేల రూపాయల ఆర్థిక సహాయం**

**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**

ప్రతి విద్యార్థి జీవితంలో క్రీడలు భాగస్వామ్యం కావాలని.. నియోజకవర్గ పరిధిలోని క్రీడాకారుల అభివృద్ధికి అనునిత్యం అండగా నిలుస్తున్నామని పటాన్చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మండల పరిధిలోని కానుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఫాతిమా, కీర్తన, ఆకాంక్ష, లావణ్య, స్మితిక విద్యార్థులు ఇటీవల జరిగిన ఖేలో ఇండియా ఉషా రాష్ట్ర స్థాయి పోటీలలో బంగారు, వెండి పతకాలతో సాధించారు. త్వరలో తమిళనాడులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ పోటీలలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే జిఎంఆర్



అండగా నిలిచారు. బుధవారం సాయంత్రం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో క్రీడాకారులను అభినందించడంతోపాటు.. 70 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్చెరు నియోజకవర్గాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. విద్యతోపాటు క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు.. మండల కేంద్రాల్లో అన్ని వసతులతో స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని విద్యార్థులకు ఆర్థిక సహాయంతో పాటు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయురాలు విజేత కుమారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, గూడెం మధుసూదన్ రెడ్డి, అశోక్, పరమేష్ యాదవ్, పెద్ద రాజు, పాల్గొన్నారు.

# దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి

**- గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి**







**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ లోని శ్రీరామ్ నగర్ ఏ పోచమ్మ గుడి నందు రాష్ట్ర మరియు జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారిని స్మరించుకుంటూ మొక్కలు నాటి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి నాయకులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఉత్తరప్రదేశ్లోని మధుర దగ్గర చంద్ర బాన్ అనే గ్రామంలో 1916 సెప్టెంబర్25న జన్మించారు. 1937లో మొదటి కొద్ది మంది స్వయం సేవకులలో ఒకరిగా చేరి ప్రదేశిక స్థాయికి ఎదిగారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంగ్ అధ్యక్షుడిగా భారతీయ జన్ సంఘ్ హైందవ రాష్ట్ర సిద్ధాంత కర్తగా వ్యవహరించారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత , జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్ , ఓబిసి మోర్చా జిల్లా నాయకులు శ్రీనివాసరావు , డివిజన్ ఓ బి సి మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు శారద, నరేష్ గౌడ్, వీరాచారి, బండారి శ్రీధర్ , శివానంద్ , యువ మోర్చా నాయకులు, యేసలా నవీన్ , మంజునాథ్, శ్యామల సతీష్ , లక్ష్మణ్ గౌడ్ , సింగారం మల్లేష్ ,గొండ సంతోష్ పాల్గొనడం జరిగింది

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిసి వినతిపత్రం అందజేసిన

**- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**


(KUNA SRISAILAM GOUD)
Ex.MLA - Quthbullapur



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు.**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి లోని కొంపల్లి మున్సిపాలిటీ లో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు నుండి పాక్ సాగర్ కి నాళా లేకపోవడం వాళ్ళ వర్షానికి అక్కడున్న పరిసర ప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తూ ఆపర్ణ పార్క్, గణనంద, ఆదిత్య పార్క్, నూజివీడు సీడ్స్ మరియు పరిసర ప్రాంతాల సమస్యను అతిత్వరగా పరిష్క రించాలని కోరడం జరిగింది.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిది లో నెలకొన్న పలు సమస్యలను కూడ పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ని కోరారుసమస్యలను పరిష్కరి ంచాలని కోరిన వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి.. సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేశా రు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు కొంపల్లి మాజీ సర్పంచ్జిమ్మి దేవేందర్ పాల్గొన్నారు

# పండుగకు ఊరెళ్తున్నారా అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి

**- బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..**
దసరా, బతుకమ్మ పండుగలకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.'దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్బంగా ఏసీపీ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు. పండుగలకు ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలివిలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్తే మంచిది.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తో మూసివేయాలి.గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలి. రద్దీగా ఉన్న బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు, తమ విలువైన వస్తువులను తమ వద్ద జాగ్రత్త పరుచుకోవాలి, బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వేలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదం.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్స్టేషన్కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ **9490617444** కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఓటు హక్కు అవగాహన పై ప్రజలతో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లీ సెప్టెంబర్ 25 (వాస్తవ తెలంగాణ)** కూకట్ పల్లీ లో విద్యార్థులు ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున సంతకాల సెకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఆదేశాల మే రకు ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యం మూల స్తంభమైన ఓటు హక్కును చోరీకి గురికాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి ఒక్కర పై ఉందని టీ పీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్ పల్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో దేశంలో జరిగిన ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఓట్లు చోరీకి గురయ్యాయని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనన్నారు. దేశంలో పాలకపక్షం వారికి అనుకూలంగా ఓట్లను తీసేయడం లేదా జాబితాలో ఎక్కించడం వంటి అవకతవకలకు పాల్పడుతోందని దీన్ని నిరోధించడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాటం కొనసాగుతోందన్నారు.విద్యార్థులు ఈ నిజాలను తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య , తూము వేణు ,గొట్టిముక్కల వెంకటేశ్వరరావు , గోపిశెట్టి రఘు , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలలో సత్తా చాటిన గీతం




**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
గీతం వ్యవస్థాపకుడు డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి స్మారక అంతర్ ప్రాంగణ క్రీడా పోటీలు (ఇంటర్ క్యాంపస్ టోర్నమెంట్), ప్రతిభావంతుల ఎంపికలో గీతం హైదరాబాదు ప్రాంగణ విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. గీతం విశాఖపట్నం, హైదరాబాదు, బెంగళూరు.. మూడు ప్రాంగణాల ప్రతిభావంతులైన విద్యార్థి అథ్లెట్లను ఈ పోటీలు ఒకచోటకు చేర్చాయి. గీతం హైదరాబాదు జట్లు అథ్లెటిక్స్, టీమ్ గేమ్ లతో పాటు రాకెట్ క్రీడలలో కూడా పతకాలు సాధించడం ద్వారా అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. అథ్లెటిక్స్ లో వంద, రెండు వందలు, 1500 మీటర్ల పరుగు పోటీలు, షాట్ పుట్, పురుషులు-మహిళల 4%ఇ%100 మీటర్ల రిలేలలో పతకాలు సాధించారు. జట్టుగా పోటీపడే క్రీడలలో, హైదరాబాదు పురుషుల జట్లు క్రికెట్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, మహిళల జట్టు వాలీబాల్ లో రజత పతకాలు సాధించాయి. కబడ్డీలో పురుషులు స్వర్ణం, మహిళలు రజతం సాధించారు. ఇక మహిళల పికిల్ బాల్, బ్యాడ్మింటన్ పోటీలలో స్వర్ణం గెలుచుకోగా, పురుషుల పికిల్ బాల్, టేబుల్ టెన్నిస్, చెస్ లలో బలమైన పోడియం ఫినిషింగ్ లతో రజతం సాధించారు. అంతేగా, గీతం హైదరాబాదు ప్రాంగణం నుంచి 33 మంది విద్యార్థులు దక్షిణ భారత ప్రాంతీయ (సౌత్ జోన్) పోటీలలో గీతం వర్సిటీకి ప్రాతినిధ్యం వహించడానికి ఎంపికయ్యారు.

# సంగారెడ్డి కలెక్టరేట్లో బతుకమ్మ సంబరాలలో నిర్మల జగ్గారెడ్డి

**- మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడిన నిర్మల జగ్గారెడ్డి**





**సంగారెడ్డి,వాస్తవ తెలంగాణ న్యూస్:**సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద టీఎన్జీవో ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి జి ఐ ఐ సి చైర్పర్సన్ నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడుతూ పూల పండుగ ఆనందాన్ని పంచుకున్న నిర్మల జగ్గారెడ్డిని మహిళా ఉద్యోగులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మహిళా సిబ్బందికి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేసే బతుకమ్మ ఉత్సవాల ప్రాముఖ్యతను వివరించారు.

# రక్తదానం దాతలకూ మేలుచేస్తుంది

**- గీతం ఫార్మసిస్ట్ దినోత్సవంలో ముఖ్య అతిథి డాక్టర్ వినయ్ కుమార్ గుప్తా ఉద్బోధ**







**పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:**
రక్తదానం చేయడం చాలా మంచిదని, అది దాతల్లో రక్తపోటును తగ్గించడంలో పాటు కొత్త రక్తాన్ని ఉత్పత్తి చేసి చురుకుగా ఉండేలా చేస్తుందని కేంద్ర ఔషధ నియంత్రణ మండలి (సీడీఎస్సీవో) ప్రాంతీయ కార్యాలయ అసిస్టెంట్ డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ వినయ్ కుమార్ గుప్తా అన్నారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో గత నాలుగు రోజులు నిర్వహిస్తున్న ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవాల ముగింపు సదస్సు గురువారం నిర్వహించారు. అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో 145 కోట్ల మంది ప్రజలు ఉన్నప్పటికీ, వియత్నాం వంటి చిన్న దేశాల నుంచి ప్లాస్మాను దిగుమతి చేసుకోవాల్సి వస్తోందని విచారం వెలిబుచ్చారు. సగం మంది ప్రజలు రక్తదానం చేయడానికి ముందుకొచ్చినా ప్రపంచ దేశాలకు మనమే రక్తం ఎగుమతి చేయవచ్చని అభిప్రాయపడ్డారు. ఔషధాలను కొనుగోలు చేసినప్పుడు బిల్లులు తప్పనిసరిగా తీసుకుని దగ్గర ఉంచుకోవాలని డాక్టర్ గుప్తా సూచించారు. తన కెరీర్ ఆరంభంలో ఫార్మా పరిశ్రమలో పనిచేశానని, రోజులో దాదాపు 16 గంటలు విభిన్న విభాగాలలో పనిచేయడం వల్ల యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ (యూపీఎస్ సీ) పరీక్షలో ద్వితీయ స్థానంలో నిలిచి, డ్రగ్ కంట్రోలర్ స్థాయికి చేరినట్టు విద్యార్థుల హర్షధ్వానాల మధ్య తెలియజేశారు. గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ జాతీయ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్ లో మంచి పురోగతి సాధించిందని, ఇక్కడున్న అత్యుత్తమ అధ్యాపకుల కృషితో అగ్రస్థానానికి ఎదగాలని ఆయన అభిలషించారు. ఐఐసీటీ-హైదరాబాదు సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ టి.కుమారగురు, యశోద ఆస్పత్రిలోని క్లినికల్ ఫార్మసిస్ట్ డాక్టర్ రేష్మా అజయ్ ఫార్మసీ వృత్తిలో ఎదుగుదల అవకాశాలు, అనుభవం, నైపుణ్యాలను విద్యార్థులతో పంచుకున్నారు. ఈ సెమినార్ ఆధునిక ఆరోగ్య సంరక్షణలో ఫార్మసిస్టుల కీలక పాత్రను ప్రధానంగా ప్రస్తావించడంతో పాటు జ్ఞానం, అభ్యాసం మధ్య అంతరాన్ని తగ్గించడంలో వారి సహకారాన్ని నొక్కి చెప్పింది. పెరుగుతున్న ఫార్మసిస్టుల పాత్ర, ఈ రంగంలో ఇటీవలి పురోగతులు, అంతర్ విభాగ సహకారం, వినూత్న రోగి కేంద్రీకృత విధానాలు, ఫార్మసీ ప్రాక్టీస్ పై ప్రపంచ దృక్పథాలు, వృత్తిపరమైన నీతి యొక్క ప్రాముఖ్యతపై ప్రధానంగా దృష్టి సారించారు. తొలుత, స్కూల్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ అతిథులను స్వాగతించి, సత్కరించారు. ఈ వేడుకలను డాక్టర్ సతీష్, డాక్టర్ పూజా మిట్టల్, ఇతర అధ్యాపకులు సమన్వయం చేశారుఈ నాలుగు రోజుల వేడుకలలో భాగంగా, వక్తృత్వం, ఇ-పోస్టర్ ప్రజెంటేషన్, వ్యాస రచన, సృజనాత్మక వీడియో తయారీ, మోడల్ ఎగ్జిబిషన్, నేపథ్య ఆధారిత ముగ్గుల పోటీ, మంట లేని వంట, టోట్ బ్యాగ్ పెయింటింగ్ వంటి వివిధ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రికెట్, వాలీబాల్, త్రోబాల్, టగ్ ఆఫ్ వార్, చెస్, క్యారమ్, బ్యాడ్మింటన్ వంటి పలు క్రీడా కార్యక్రమాలు విద్యార్థులలో స్నేహ స్ఫూర్తిని, బృంద కృషిని పెంపొందించాయి.ప్రారంభ, ముగింపు వేడుకలలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరించడంతో పాటు వర్ధమాన ఫార్మసిస్టుల సృజనాత్మకతను వెల్లడించాయి. ఈ వేడుకలు ఫార్మసీ వృత్తి, దాని అభివృద్ధితో పాటు విద్యార్థులు తమ భవిష్యత్ కెరీర్లలో ఆవిష్కరణ, నీతి, శ్రేష్ఠతను నిలబెట్టుకోవడానికి ప్రేరణనిచ్చాయి. వివిధ పోటీల విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు.

# కెమికల్ పరిశ్రమలో కార్మికుడి గాయాలు

**- అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ పడి తీవ్రంగా గాయపడ్డ కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలి**



**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:**
సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం సిద్దాపూర్ లోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శించిన సిఐటియు నాసదాశివపేట మండలం సిద్ధాపూర్ లో గల అరెనే లైఫ్ సైన్స్ పరిశ్రమలో కెమికల్ లీకై నలుగురు కార్మికులు తీవ్రంగా గాయపడి సంగారెడ్డిలోని బాలాజీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు ఈ ఘటన తెలుసుకున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు న్యాయవాది సుభాష్ సిఐటియు నాయకులు వంశీ బాలాజీ హాస్పిటల్ లో కార్మికులను పరామర్శించారు డాక్టర్ శ్రీధర్ గాయపడిన కార్మికులను చూసి వారి పరిస్థితిని బట్టి హైదరాబాద్ తరలించాలని సూచించారుఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ గాయపడిన కార్మికులకు కార్పొరేట్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.. యాజమాన్యం యొక్క నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగి కార్మికులు తీవ్ర గాయాల పాలైనారని అన్నారుగాయపడ్డ కార్మికులు శివారెడ్డి శ్రీనివాస్ దివాకర్ సింహాచలం వీరిలో ముగ్గురికి ముఖము చేతులు కాళ్ళు శరీర భాగాలు కాలిపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు యాజమాన్యం వెంటనే స్పందించి కార్మికులను కార్పొరేట్ హాస్పిటల్ తరలించాలని, ప్రమాదానికి కారణమైన యాజమాన్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు లేనిపక్షంలో పరిశ్రమ ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# వెల్టూరు గ్రామంలో స్వేచ్ఛ ధన పరిశుద్ధ కార్యక్రమం నిర్వహణ





**సదాశివపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం పట్టణ పరిధిలో గల వెల్టూర్ గ్రామంలో ఈరోజు సచిత.-హే.-సేవ 20 25. 17 వ సెప్టెంబర్ నుండి 2 వ అక్టోబర్ వరకు గ్రామ పంచాయతీ గురువారం నాడువెల్టూరు. గ్రామంలో ప్రజల సహకారం ద్వారా పరిశుద్ధ కార్యక్రమాల నిర్వహణ స్వచ్ఛదల తొలగింపు స్వచ్ఛ గ్రామీణల సంక్షేమ కార్యక్రమాలు. పర్యావరణ హేరమైన పండుగల నిర్వహణ ని. శ్రమదానం చేద్దాం నిత్యం స్వచ్ఛదని పోనిద్దాం. మన ఇల్లు మన వాడ మన ఊరు. మన ఆరోగ్య క్రమ కార్యక్రమంలో భాగంగా వెల్టూర్ గ్రామ ప్రజలు ఈరోజు స్వచ్ఛత సేవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. గ్రామపంచాయతీ సెక్రటరీ జి అనిల్ కుమార్యాదవ్ ఆధ్వర్యంలో పంచాయతీ అంగన్వాడి ద్వాక్రా మహిళ సభ్యులు. మంజుల. సంపూర్ణ. అనురాధ. వెంకటమ్మ. యాదమ్మ. సత్తమ్మ. వెల్టూర్ గ్రామ మహిళలు తదితరులు కార్యక్రమంలోపాల్గొన్నారు

# ఫతేనగర్, జింకలవాడలో పర్యటించిన కార్పొరేటర్ సతీష్ గౌడ్



**కూకట్ పల్లీ సెప్టెంబర్ 25 (వాస్తవ తెలంగాణ)**ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడలో గురువారం కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ జిహెచ్ఎంసి ఏఈ రాధాకృష్ణ తో కలిసి స్థానిక వెల్ఫేర్ జింకలవాడ వాసులతో కలిసి సమస్యలపై పర్యటించరు అసోఎ సియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ కి దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు కమ్యూనిటీ హాల్ యొక్క కాంపౌండ్ వాల్ శిథిలావస్థకు చేరింది అని దానిని పునర్మించాలని అదేవిధంగా కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఉన్న ఏరియాలో సిసి రోడ్లు వేయించాలని నూతన గేట్లు ఏర్పాటు చేయాలని కోరరు బస్తీకి అనుకొని ఉన్న 150 గజాల స్థలంలో ఓపెన్ జిమ్ ని ఏర్పాటు చేయాలని అన్నారు కార్పొరేటర్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో బస్తీలో దాదాపు అన్ని పనులు పూర్తి చేయడం . నాల పరివాహక ప్రాంతం కాబట్టి నాలా ముంపు నుండి బస్తీ ముంపుకు గురి కాకుండా రిటర్నింగ్ వాల్ నీ కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు ఈ పనులను కూడా అతి త్వరలో నిధులు మంజూరు చేయించుకొని పనులు ప్రారంభిస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# నాగారం 14వ వర్డ్ లో సి సి రోడ్డు పనులు ప్రారంభించినా ముప్పు శ్రీనివాస్ రెడ్డి





**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపల్ పరిధి 14 వ వార్డు సంతోష్ నగర్ కాలనీ కమిటీ అసోసియేషన్ పిలుపుమేరకు మెయిన్ రోడ్ నుంచి కాలనీ కి వెళ్లే ప్రధాన దారి సిసి రోడ్ పనులను ప్రారంభించిన నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మరియు నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు హనుమంతరావు , కేశవ రెడ్డి, లింగం చారి, కాలనీవాసులు పాల్గొన్నారు

# ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి వినతి



**కూకట్ పల్లీ , సెప్టెంబర్ 25 (సెప్టెంబర్ 25 )**కూకట్ పల్లీ ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య,కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్ పల్లీ నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము,భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు,యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు.అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి,సభ్యులు అనిల్ కిషోర్,బాలాపురం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంబాపూర్ ఎస్వీఎస్ కంపెనీ పరిశ్రమ మృతుడి కుటుంబానికి సాయం



**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:** మంబాపూర్ ఎస్వీఎస్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం..యాజమాన్యంతో చర్చించి కుటుంబానికి నష్టపరిహారం అందజేత.కార్మిక నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గం లోని కార్మికులకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారు. పొట్ట కూటికోసం కుటుంబాలను విడిచిపెట్టి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో దినసరి కూలీలుగా పని చేస్తూ ప్రమాదాల్లో మృతి చెందిన వారికి నేనున్నా అంటూ వారికి భరోసా అందిస్తున్నారు..తాజాగా గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిధిలోని ఎస్వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ (21) రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కార్మికుడికి తగిన న్యాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబ సభ్యులతో పాటు ఉత్తరాది రాష్ట్రాల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జిఎంఆర్ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. పరిశ్రమ ప్రతినిధులతో చర్చించారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన మృతుడు అభిషేక్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అసంఘటితరంగ కార్మికులతో ప్రమాదకర విధులు అప్పగించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జిఎంఆర్ సూచన మేరకు.. మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు అంత్యక్రియలకు లక్ష రూపాయలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, ఉత్తరాది సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో మృతుని కుటుంబీకులకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో విధులు నిర్వర్తిస్తున్న లక్షలాదిమంది అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి యాజమాన్యాలు కట్టుబడి ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ సింగ్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శ్రీ దత్తాత్రేయ శిరిడి సాయిబాబా మందిరాలు మహాద్భుతం.





**శివ్వంపేట,వాస్తవ తెలంగాణ న్యూస్:** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు ఒక చిన్న గ్రామం ఆ గ్రామంలో పెద్దగోని జిన్నారం స్వర్గీయ అంజమ్మ లింగయ్య గౌడ్ పుణ్య దంపతుల సంతానం పెద్దగోని జిన్నారం శివకుమార్ గౌడ్ వారి ధర్మపత్ని రమాదేవి వీరు శ్రీ శ్రీ శ్రీ విశ్వయోగి విశ్వంజి మహారాజ్ దివ్య ఆశీస్సులతో గూడూరులో శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ద్వారా దేశంలోనే ఎక్కడ లేని విధంగా మొట్టమొదటిసారిగా శ్రీ గురు పీఠంలో నిర్మించిన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి. శ్రీ షిరిడి సాయిబాబా మందిరాలను మహాద్భుతంగా నూతనంగా నిర్మించి ఈ మందిరాలలో దేవతామూర్తులను ప్రతిష్టించారు. అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి గురువారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం ఇక్కడికి ఎక్కడెక్కడ నుంచి విచ్చేసిన భక్తులు స్వామివారిలను దర్శించుకోవడం జరుగుతుంది. అనంతరం భక్తులు మాట్లాడుతూ మహత్తరమైన మందిరం నిర్మించడం మహా అద్భుతం అని భగవంతుని కృపా కటాక్షం ఉంటేనే గాని ఇలాంటి గొప్ప పనులు సాధ్యమవుతాయని కొందరు అందరికోసం జన్మిస్తారని వారే ఈ దంపతులు పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ లుఈ ప్రాంతంలో జన్మించి వారి గురించి తెలుసుకోగా వారు చేస్తున్న సేవలు వర్ణనాతీతమని సోదరుల పేరా ట్రస్టులు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు ఫీజులు అందిస్తూ. ఉన్నత చదువులకు పంపడం చుట్టు ప్రక్కన ఉన్న గ్రామాల వృద్ధులకు తనకు తోచిన విధంగా వారికి విరాళం బట్టలు పండ్లు అందియడం చాలా గొప్ప విషయమని ఈ ప్రాంతంలో పూర్వము ఋషులు గురువులు తపస్సు చేసి ఉంటారని అందుకే ఈ ప్రాంతంలో మానవ జన్మలో జన్మించిన ఈ దంపతులు చేస్తున్న సేవలు మహా గొప్పయని. ఈ ప్రాంత వాసులుగా జన్మించడం మా అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఆ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతోఅష్టైశ్వర్లతో జీవిస్తూ మరెందరికో సేవలందియాలని ఆ దత్తాత్రేయుని శిరిడి సాయిబాబాను ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్. బిక్షపతి యాదవ్. పెద్దలు. సత్యనారాయణ. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి రివ్యూ మీటింగ్

**-కొల్చారం మండలం లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష**





**కొల్చారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** గ్రామాలలో ప్రజలకు సాధారణ వసతులు కల్పించడంలో ఇలాంటి లోటుపాట్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన కొల్చారం ఎంపీడీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో వీధి దీపాలు, చెత్త, డ్రైనేజీల సమస్యలు ఉండకుండా చూడాలన్నారు. మంచినీటి సమస్యలు పరిష్కరించాలన్నారు. వర్షాలు నేపథ్యంలో చెరువు కుంటలు, రోడ్లు, కల్వర్టులు ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్తు స్తంభాల సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. గ్రామాలలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లు చేయాలని, బతుకమ్మ ఘాట్లను సిద్ధం చేయాలన్నారు. వర్షాలకు శిథిలమైన ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం స్థితిగతులపై ఆరా తీశారు. పలువురు పంచాయతీ సెక్రటరీలు స్వంత ఖర్చులతో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు తెలిపారు. ఒక్కో సెక్రటరీ సుమారు నాలుగు ఐదు లక్షలు వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే వారిని అభినందించి వారి పెండింగ్ బిల్లులు చెల్లించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఈవో రాధా కిషన్ తాసిల్దార్ శ్రీనివాస్ చారి, ఎంపీడీవో రఫీకున్నిస, ఎంఈఓ సత్యనారాయణ, ఎలక్ట్రిసిటీ ఏఈ హైమద్ అలీ, డిప్యూటీ తాసిల్దార్ నాగవర్ధన్, ఎంపీ ఓ కృష్ణవేణి,ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" కార్యక్రమం నిర్వహించినా నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి.






**కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "ఎక్ దిన్, ఎక్సాత్ సాత్, ఎక్ గంట" శుభ్రతా కార్యక్రమం లో భాగంగా, నాగారం మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమం నాగారం మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. మున్సిపాలిటీ సిబ్బంది, కాలనీవాసులు సమిష్టిగా పాల్గొని ఉదయపు శ్రమతో పరిసరాలను శుభ్రపరిచారు.ఈ సందర్భంగా కమిషనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజల భాగస్వామ్యం శుభ్రతలో ఎంతో కీలకమైనది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో శుభ్రతపై అవగాహన పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం ద్వారా మన వాతావరణం మెరుగవుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ కుమార్, రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు,మేనేజర్ సురేష్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బి. శ్రావణ్ కుమార్, సానిటరీ ఇన్‌స్పెక్టర్లు ప్రదీప్, ఎ.బాబు,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు,మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొనడం విశేషం. ఈ కార్యక్రమం డబుల్ బెడ్‌రూమ్ కాలనీలోని వాతావరణాన్ని శుభ్రంగా మరియు ఆరోగ్యకరంగా మారుస్తూ, ప్రజలలో శుభ్రతపై చైతన్యం తీసుకురావడంలో మైలురాయిగా నిలిచింది అని నాగారం మున్సిపాలిటీ కమిషనర్ భాస్కర్ రెడ్డి అన్నారు.

# కొండకల్ గ్రామంలో ముగింపు దశకు చేరిన మూడు దేవాలయాల నిర్మాణం

**- 5 లక్షల 51 వేల రూపాయలు విరాళంగా ప్రకటించిన భానూరి కృష్ణ**

**- 1 లక్ష 21 వేల రూపాయలు అందజేసిన గొరిగే వీరయ్య**





**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్** శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో నిర్మాణం జరుగుతున్న భ్రమరాంబ మల్లికార్జున స్వామివారి, కామరతి బీరప్ప స్వామివారి, కొండపోచమ్మ అమ్మవారి ఆలయాలు పూర్తి కావడానికి వస్తున్నాయి. గురువారం గ్రామంలో కురుమ సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, పంతులు ఆధ్వర్యంలో ఆలయాల ప్రతిష్ఠాపనకు సంబంధించిన పత్రిక రచన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంతులు మాట్లాడుతూ, ఆలయాల ప్రతిష్ఠాపన మహోత్సవం నవంబర్ 30వ తేదీ నుంచి ప్రారంభమై డిసెంబర్ 3వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ నాలుగు రోజుల పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు, అర్చనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వివరించారు. ఆలయాల నిర్మాణానికి తోడ్పాటు అందించడానికి పలువురు ఉదారంగా ముందుకు వచ్చారు. బుల్కాపూర్ గ్రామానికి చెందిన భానూరి కృష్ణ తన వంతు సహాయంగా రూ. 5 లక్షల 51 వేల రూపాయలు విరాళంగా ప్రకటించగా, కొండకల్ గ్రామా మాజీ సర్పంచ్ గొరిగే వీరయ్య రూ. 1 లక్ష 21 వేల రూపాయలు, గుత్తి రామ లక్ష్మణ్ లక్ష 12 వేల రూపాయలు విరాళంగా అందించారు. వీరి సహకారం ఆలయాల అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని గ్రామ పెద్దలు అభినందించారు. ఈ సందర్భంగా భానూరి కృష్ణ, గొరిగే వీరయ్య మాట్లాడుతూ ఆలయాల నిర్మాణంలో మా వంతు సహాయం అందించే అవకాశం రావడం మాకు గర్వంగా ఉంది. ఈ ఆలయాలు గ్రామ ప్రజల భక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయి. భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చే క్షేత్రంగా మారుతాయి" అని తెలిపారు.

# మంబాపూర్ యస్ వి యస్ రెఫకంప్ పారిశ్రామికలో కార్మికుడు మృతి

**రెండు రోజులు గడుస్తున్న గోప్యంగా దాచిన పరిశ్రమ యాజమాన్యం**
**ఎటువంటి సేఫ్టీ లేకపోవడం వల్లనే అభిషేక్ శర్మ మృతి**
**గుట్టుచప్పుడు కాకుండా గోప్యంగా దాచిన పరిశ్రమ యాజమాన్యం**








**గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్ , సెప్టెంబర్ 25 ( సిరి న్యూస్ )** యస్ వి యస్ పరిశ్రమలో పనిచేస్తున్న అభిషేక్ శర్మ కేబుల్ పైప్ ఫోల్డింగ్ ప్రెస్సింగ్ మిషన్ దగ్గర పని చేస్తుండగా మిషన్ లాగడంతో మిషిన్ లో పడిపోయి అభిషేక్ శర్మ మృతి చెందాడుగుమ్మడిదల మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో యస్ వి యస్ రెఫకంప్ పారిశ్రామికలో పనిచేస్తున్న అభిషేక్ శర్మ 22 సంవత్సరాలు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి యస్ వి యస్ పరిశ్రమలో లేబర్ గా పనిచేస్తున్నాడు 24.09.2025 నాడు ఉదయం 4 గంటల 30 నిమిషాల సమయంలో కేబుల్ పైప్ ఫోల్డింగ్ ప్రెస్సింగ్ మిషన్ దగ్గరగా పనిచేస్తుండగా అకస్మాత్తుగా మిషన్ లాగడంతో అభిషేక్ శర్మ మిషన్ లో పడిపోయాడు చుట్టుపక్కల పనిచేస్తున్న లేబర్ యాజమాన్యానికి తెలుపగా అభిషేక్ శర్మ నీ వెంటనే సూరారం లోని మల్లారెడ్డి హాస్పిటల్ కి తరలించారు అక్కడ వైద్యులు చూసి చనిపోయాడని వైద్యులు తెలిపారు ఈ విషయం అభిషేక్ శర్మ కుటుంబ సభ్యులకు తెలుపగా అభిషేక్ శర్మ తండ్రి లుద్దూర్ శర్మ తనయుడు అనికేత్ శర్మ గుమ్మడిదల పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు యస్ వి యస్ యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు అభిషేక్ శర్మ మృతిని పటాన్చెరువులోని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టానికి తరలించారు



# ఇసోజిపేట లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం





**పుల్కల్ వాస్తవ తెలంగాణ న్యూస్/**

సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న "స్వచ్ఛత హి సేవ శుభ్రతా కార్యక్రమం లో భాగంగా, పుల్కల్ పరిధిలోని ఇసాజి పేట గ్రామంలో ప్రత్యేక శుభ్రతా కార్యక్రమం ఘనంగా నిర్వహించరు. ఈ కార్యక్రమం పంచాయతీ కార్యదర్శి రామ కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ సిబ్బంది కాలనీవాసులు సమిష్టిగా పాల్గొని ఉదయపు శ్రమతో పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా కార్యదర్శి రామక్రిష్ణ మాట్లాడుతూ...ప్రజల భాగస్వామ్యం శుభ్రతలో ఎంతో కీలకమైనది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజంలో శుభ్రతపై అవగాహన పెరుగుతుంది. ప్రతి ఒక్కరూ చురుకుగా పాల్గొనడం ద్వారా మన వాతావరణం మెరుగవుతుంది" అని అన్నారు. కాలనీలోని వాతావరణాన్ని శుభ్రంగా మరియు ఆరోగ్యకరంగా మారుస్తూ, ప్రజలలో శుభ్రతపై చైతన్యం తీసుకురావడంలో మైలురాయిగా నిలిచింది అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# ప్రపంచ రేబిస్ డే సందర్భంగా వెట్ వ్యూ పెట్ క్లినిక్ ఉచిత వ్యాక్సిన్

- **ప్రపంచ రేబిస్ డే సందర్భంగా యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ ఏర్పాటు**
- **జయభేరి పార్క్ కొంపల్లి ఉచితంగా వెట్ వ్యూ పేట్ క్లినిక్ కార్యక్రమం**
- **సేవ చేయాలనే దృక్పథంతోనే డాక్టర్లు సుజాత దినేష్ మోహిత్ క్యాంపు ఏర్పాటు**




**హైదరాబాద్ సెప్టెంబర్ 25 (వాస్తవ తెలంగాణ)** రేబిస్ వ్యాక్సినేషన్ ని ప్రముఖ వ్యక్తి లూయిస్ పాస్టర్ కనుగొన్నారు. అతను సెప్టెంబర్ 28 వ తేదీ రోజునే పరమపదించారు .కావున అదే సెప్టెంబర్ 28 వ తేదీరోజు నుండి గత కొన్నేళ్లుగా ప్రతి సంవత్సరం వరల్డ్ రేబిస్ డే నిర్వహిస్తున్నారు . ఈ సందర్భంగా వైద్యుడు దినేష్ మోహిత్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ఇండియాలో రేబిస్ కారణంగా 35 శాతం మనుషులు చనిపోతున్నారు .కావున ప్రతి ఒక్కరు యాంటి రేబిస్ వ్యాక్సినేషన్ నీ జంతువులకు కుక్కలకు, పిల్లులకు ఇప్పించవలసిందిగా కోరుతున్నారు.. తద్వారా జంతువులు మరియు హ్యూమన్ రేబిస్ వల్ల మరణం లేకుండా ఆరోగ్యంగా ఉండగలం . రేబిస్ డే సందర్భంగా సెప్టెంబర్ 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు వెట్ వ్యూ పెట్ క్లినిక్ ద్వారా ఉచిత యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ జయభేరి పార్క్ కొంపల్లి లో ఉచితంగా ఇవ్వబడుతున్నందున ప్రతి ఒక్కరు తమ కుక్కలకు వ్యాక్సినేషన్ ఇప్పించవలసిందంగా డాక్టర్లు సుజాత,దినేష్ మోహిత్ కోరడం జరిగింది. ఇటువంటి మంచి కార్యక్రమాలకు మహాదేవ్ సేవ ట్రస్ట్ కూడా ఎప్పుడు అండగా ఉంటుందని వైద్యులు తెలిపారు

# సృష్టి ఆసుపత్రి కేసులో ఈడీ ఎంట్రీ




**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** సరోగసి పేరుతో సృష్టి ఆసుపత్రి వేదికగా డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసు వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎంట్రీ ఇచ్చింది. అందులోభాగంగా ఆమెను మరికొద్ది రోజుల్లో ఈడీ ప్రశ్నించనుంది. పిల్లలు లేని దంపతులనే లక్ష్యంగా చేసుకుని డాక్టర్ నమ్రత రూ. లక్షల్లో నగదు వసూలు చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కోనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. ఇదే విషయాన్ని పోలీసులు తన నివేదికలో స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడలో డాక్టర్ నమ్రత జన్మించారు. విశాఖపట్నంలోని ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్.. జేజీఎం మెడికల్ కాలేజీలో ఎండీ గైనకాలజీని ఆమె పూర్తి చేశారు. అనంతరం విజయవాలో తన వైద్య వృత్తిని ప్రారంభించారు. అలా ఫెర్టిలిటీ సెంటర్‌ను స్థాపించారు. ఆ తర్వాత హైదరాబాద్‌కు మారిన ఆమె.. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో సైతం ఈ కొత్త ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేశారు. అయితే డాక్టర్ నమ్రత.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని ఆసుపత్రుల కు వచ్చే పేద మహిలను లక్ష్యంగా చేసుకుని.. ఈ దందా కొనసాగించారుఅలా మహిళలకు నగదు ఆశ చూపించి.. వారి గర్భాలను కొనసాగించేలా ఒప్పందాలు సైతం చేసుకున్నారు. దీంతో సంతానం లేని దంపతులకు ఆ మహిళల గర్భాన్ని సరోగసీగా చెప్పి.. వారి నుంచి రూ. 20 నుంచి 30 లక్షల వరకు వసూల్ చేశారు. ఇలా కోట్లాది రూపాయిలు సంపాదించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. దీంతో ఈడీ సైతం ఈ కేసులో ఎంట్రీ అయింది. అంతేకాకుండా.. ఈ కేసులో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈడీ ఎంట్రీతో ఈ కేసులో మరిన్ని సంచలన విషయాలు బహిర్గతం అవుతాయనే ఒక చర్చ సైతం సాగుతోంది.

# సోషల్ మీడియాలో ఆ పోస్టులు పెడితే కఠిన చర్యలు: డీజీపీ జితేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 25:** సోషల్ మీడియా లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి తెలంగాణ డీజీపీ జితేందర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు డీజీపీ. సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు తెరవాలని ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఉత్తర్వులు జారీ చేశారు డీజీపీ జితేందర్. కాగా, ఇటీవల సోషల్ మీడియాలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. ఎంతోమంది అమాయకులు వీటి బారీన పడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సైబర్ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదల పెట్టవద్దని డీజీపీ జితేందర్ ఆదేశించారు. ఇలా చేస్తే సైబర్ నేరాలకు అడ్డుకట్టు వేయవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# అలా ఎదగాలంటే స్వదేశీ వస్త్రాలు ఉపయోగించాల్సిందే



**హైదరాబాద్, సెప్టెంబర్ 25:** దిన్ దయాళ్ ఉపాధ్యయ జయంతి సందర్భంగా ఎంపీ లక్ష్మణ్ నివాళులర్పించారు. ఈరోజు (గురువారం) ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. దిన్ దయాళ్ ఉపాధ్యాయ ఇచ్చిన సందేశాన్ని మోదీ సాకారం చేస్తున్నారని తెలిపారు. ప్రధాని జన్ ధన్ ఖాతాలు తెరిపించి బ్యాంకులకు చేరువ చేశారని.. దిక్కు లేని వారికి మోదీ దిక్కయ్యారని చెప్పుకొచ్చారు. 4 కోట్ల మందికి ఆవాసం నిర్మించారన్నారు. మరుగు దొడ్లు నిర్మించడంతో పాటు.. అనేక కార్యక్రమాలు తీసుకు వచ్చారని ఎంపీ పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారపడకూడదని స్వదేశీ వస్తువులను ఉపయోగించాలని పిలుపు ఇచ్చారన్నారు. అక్టోబర్ 2న చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి.. చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారతదేశాన్ని అభివృ ద్ధిలో 4వ స్థానానికి మోదీ తీసుకువచ్చారని అన్నారు. పేద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా కొనుగోలు చేసే వస్తువులపై జీఎస్టీ తగ్గించారని.. గొప్ప సంస్కరణ తీసుకువచ్చారని కొనియాడారు. అమెరికా లాంటి దేశాలు టారిఫ్ పేరిట ఇబ్బందులు పెడుతు న్నా.. దేశంలో అనేక స్టార్టప్ సంస్థలు తీసుకువస్తున్నారని అన్నారు. సేవ పక్వడలో ప్రజలందరూ పాల్గొనాలని పిలుపుని చ్చారు. 2047 వరకు దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగా లంటే వస్త్రాలు ఉపయోగించాలని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

# గే యాప్ ద్వారా ఛాటింగ్ హెూటల్‌కు వెళ్తే ఛీటింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 25:** ప్రముఖ గే యాప్ అయిన గ్రైండర్ యాప్ ద్వారా పరిచయ మైన యువకుడి చేతిలో మోసపోయిన మరో యువకుడు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. గ్రైండర్ యాప్ ద్వారా ఇద్దరు యువకులు ఛాటింగ్ చేసుకున్నారు. ఆ ఇద్దరిలో ఒకరు మాదాపూర్‌లో డాక్టర్‌గా పని చేస్తున్నారు. ఇద్దరూ కలవాలని నిర్ణయించుకుని అయ్యప్ప సొసైటీలో ఓయో రూమ్ బుక్ చేసుకున్నారుఆ ఓయో రూమ్‌కు వెళ్లిన తర్వాత డాక్టర్‌పై మరో యువకుడు అఘాయిత్యానికి పాల్పడడానికి ప్రయత్నించాడు . డాక్టర్ నిరాకరించటంతో అతడిపై దాడికి దిగాడు. తనకి డబ్బులు ఇవ్వకుంటే ఇలా ప్రైవేట్ గా కలిసిన విషయాన్ని ఇంట్లో చెబుతానని డాక్టర్‌ను ఆ యువకుడు బెదిరించాడు. దీంతో భయపడిన డాక్టర్ 5000 రూపాయలు చెల్లించి అక్కడి నుంచి బయటపడ్డాడు. బయటికి వచ్చాక ఆ డాక్టర్‌ను ఆ యువకుడు ఫాలో అయ్యాడు . డాక్టర్ పనిచేస్తున్న హాస్పిటల్ కి వెళ్లి న్యూసెన్స్ క్రియేట్ చేశాడు. మరిన్ని డబ్బులు ఇవ్వాలని బెదిరించాడు. దీంతో సదరు డాక్టర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు గాలింపులు చేపడుతున్నారు.

# గురుకుల నియామకాలపై హైకోర్టు కీలక తీర్పు



**హైదరాబాద్ :**గురుకుల నియామకాల భర్తీకి సంబంధించి తెలంగాణ హైకోర్టు లో నమోదైన పిటిషన్‌ని తాజాగా విచారించింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక తీర్పు వెల్లడించింది. తెలంగాణ గురుకుల నియామకాల వ్యవహారం హైకోర్టుకు చేరగా.. దీనిపై న్యాయస్థానం కీలక తీర్పు వెల్లడించింది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా.. మిగిలిన ఖాళీలను పిటిషనర్లతో భర్తీ చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండేళ్ల క్రితం 9 వేల ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో చాలా వరకు పోస్టులు మిగిలి పోయాయని.. వాటిని తదుపరి మెరిట్ లిస్ట్ అభ్యర్థులతో భర్తీ చేయాలని కోరుతూ పిటిషనర్లు కోర్టును ఆశ్రయించారు. దీనిపై కోర్టు స్పందిస్తూ.. వచ్చే ఆరు నెలల్లోగా పిటిషనర్లతో ఈ నియామక ప్రక్రియ పూర్తి చేయాలని ఖాళీలను పిటిషనర్లతో భర్తీ చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. 6 నెలల్లోగా ఈ భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. కోర్టు తీర్పు వల్ల పిటిషనర్లకు ఉద్యోగం లభించే అవకాశం దక్కింది. దీనిపై పిటిషనర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెండు సంవత్సరాల క్రితం అనగా 2023లో తెలంగాణ గురుకుల నియామక సంస్థ 9 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో అవరోహణ క్రమాన్ని పాటించలేదు. అలానే మెరిట్ ఉన్న క్యాండ ిడేట్స్‌కు మెరుగైన పోస్టులు వచ్చాయి. దీంతో నియమాక ప్రక్రి యలో సమస్యలు తలెత్తాయి. అలానే చాలా పోస్టులు ఖాళీగా ఉండిపోయాయి. అయితే ఈ ఖాళీ పోస్టులను మెరిట్ జాబితాలో తర్వాత స్థానంలో ఉన్న అర్హులైన అభ్యర్థులకు కేటాయించాలని కోరుతూ. కొందరు హైకోర్టులో పిటిషన్లు వేశారు. తాజాగా ఈ పిటిషన్లను విచారించిన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. ఖాళీ ఉన్న పోస్టులను తర్వాత మెరిట్ వారితో అనగా పిటిషన ర్లతో చేయాలని హైకోర్టు తెలిపింది. ఈమొత్తం ప్రక్రియ ఆరు నెలల్లోగా ముగిసేలా చూడాలని అధికారులను ఆదేశించింది.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, మెహర్ నగర్, గౌస్ కొండ, రామలింగంపల్లి, భీమనప ల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నూతన గ్రామ పంచా యతీ భవన నిర్మానం, పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వ కృషి చేస్తుందని తెలిపారు. జలాల్‌పూర్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్– 1, యూనిట్– 2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మన్నె వెంకట్ రెడ్డి, అనిరెడ్డి జగన్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, మార్కెట్ సుర్వి వెంకటేశ్, రేణిగుంట లాలయ్య, కుక్క దానయ్య, మద్ది అంజిరెడ్డి

# వైసీపీ హయాంలో చిరంజీవిని అవమానించారంటూ బాలయ్య ఫైర్



**అమరావతి, సెప్టెంబర్ 25:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో (గురువారం) హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ ఫైరయ్యారు. జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే కామినేని చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదుకామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమే అని చెప్పిన బాలకృష్ణ.. కూటమి ప్రభుత్వంలోనూ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ తనది 9వ పేరుగా ముద్రించిందన్నారు. ఇలా రాసింది ఎవరని, ఆరోజే దానిపై తాను అభ్యంతరం వ్యక్తం చేశానని బాలకృష్ణ ఆగ్రహించారు. అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే తాను ఈ అంశంపై స్పందించానన్న బాలకృష్ణ.. ఏదైనా తప్పు మాట్లాడితే క్షమించండంటూ సభను కోరారు.

# దసరా నవరాత్రులు డ్రెస్ కోడ్‌తో అసెంబ్లీకి ఎమ్మెల్యేలు




**అమరావతి, సెప్టెంబర్ 25:** దసరా నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో నవరాత్రుల్లో రోజూ అమ్మవారికి ఏ రంగు దుస్తులతో అలంకరిస్తున్నారో.. అదే రంగు వస్త్రాలతో అసెంబ్లీకి వెళ్లాలని వారంతా నిర్ణయించారు. అందులో భాగంగా గురువారం అంటే నవరాత్రుల్లో నాలుగో రోజు అమ్మ వారు శ్రీకాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు. దీంతో మహిళా ఎమ్మెల్యేలంతా ఈ రోజు పసుపు రంగు దుస్తులు ధరించిన అసెంబ్లీకి హాజరయ్యారు. అయితే రాష్ట్రాన్ని చల్లగా చూడాలని ఆ దుర్గమ్మను తామంతా వేడుకున్నామని వారు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలపై ప్రజలకు సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో తామంతా ఈ డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నామని వారు వివరించారు. ఇక దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ప్రారంభమైనాయి. సెప్టెంబర్ 23వ తేదీన ఈ నవరాత్రలు ప్రారంభమైనాయి. ఇవి అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి.మరో వైపు అసెంబ్లీలో ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకాలను పార్టీ నేత టీడీ జనార్దన్ అందజేశారు. అనంతరం సభ ముఖ ద్వారం వద్ద వారంతా ఎన్టీఆర్ పుస్తకాలు పట్టుకుని గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా జై ఎన్టీఆర్, జోహార్ ఎన్టీఆర్ అంటూ వారంతా బిగ్గరగా నినాదాలు చేశారు.

# విశాఖ టు సియోల్ పోరాటానికి సలాం.




**విశాఖ :** దక్షిణకొరియాలో విశాఖ ఎల్జీ పాలిమర్స్ బాధితులు ఆందోళన చేపట్టారు. సియోల్‌లోని హెడ్‌క్వార్టర్స్ ట్విన్ టవర్స్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గ్యాస్ లీక్ మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతోన్న వందలమంది కార్మికులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఘటన అనంతరం ఎల్జీ పాలిమర్స్ నుంచి ఎలాంటి సాయం అందలేదని బాధితులు పేర్కొన్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా ఎల్జీ పాలిమర్స్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితులకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా.. 2020 మే 7న విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో స్టైరిన్ గ్యాస్‌లీకై 15మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత చికిత్స పొందుతూ ఇంకా చాలామంది చనిపోయారనేది ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. అయితే, ఆ 15మంది మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇచ్చింది అప్పటి వైసీపీ ప్రభుత్వం అంతేకాదు, ఆస్పత్రిపాలైన వారికి కూడా సాయం అందించింది. ఆరోజు 6 వందల మందికి పైగా అస్వస్థతకు గురికాగా.. దాదాపు 20వేల మందిపై ఆ ప్రభావం పడింది. ఇప్పటికీ వందలాది మంది అనారోగ్యంతో బాధపడుతూ ట్రీట్‌మెంట్‌కి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ ప్రమాదం జరిగి ఐదేళ్లు దాటిపోతున్నా.. ఇప్పటివరకూ కంపెనీ ఆదుకోలేదంటున్నా రు బాధితులు..ఐదేళ్లుగా కంపెనీని అడిగిఅడిగీ అలసిపోయి.. దక్షిణకొరియాలోని హెడ్‌క్వార్టర్స్ ముందు నిరసనకు దిగామంటున్నారు బాధితులు.. సియోల్‌లోని హెడ్‌క్వార్టర్స్ ట్విన్ టవర్స్ ముందు ఆందోళన చేపట్టిన ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్.. బాధితులకు న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్ బాధితులకు అండగా పలు అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు నిలిచాయి. విశాఖ నుంచి సియోల్ తీసుకెళ్లి.. హెడ్‌క్వార్టర్స్ ముందు నిరసన తెలిపేలా చేశారు.. అంతకుముందే మూడు ప్రధాన డిమాండ్లతో నాయకత్వానికి ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతిపత్రం సమర్పించింది.

# రాజకీయాల్లో నలిగిపోతున్నా




**అమరావతి:** ఏపీ రాజకీయాల్లో జనసేన పార్టీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. పార్టీలో అంతర్గత రాజకీయాలు, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం, పవన్ సీఎం కావడం.. ఇలా పలు కీలక అంశాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు తాడేపల్లి గూడెం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ . సీనియర్ జర్నలిస్ట్ జాఫర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని తనకు ఉందని.. పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా శిరోదార్యమన్నారు. పవన్ కళ్యాణ్ ఏం మాట్లాడతారో మైకు ముందుకు వచ్చేవరకు ఎవరికి తెలియదని.. ఆయన ఏం చెప్పాలనుకున్నా ఓపెన్‌గా చెబుతారన్నారు.రేపు తనకు పదవి లేకపోయినా పవన్ కళ్యాణ్ వెంట ఉంటానన్నారు బొలిశెట్టి శ్రీనివాస్ . తనకు పదవి అక్కర్లేదని.. ఐదేళ్ల తర్వాత తనకు అసలుఎలాంటి పదవి అవసరం లేదు (వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను) అన్నారు. తన తర్వాత సమాజానికి సేవ చేసేవాళ్లను ప్రజలు కచ్చితంగా ఎన్నుకుంటారన్నారు. తాను రాజకీయాల్లో నలిగిపోతున్నానని.. తన వ్యాపారం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తనకు ఫ్రీడమ్ లేకుండా పోయిందన అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. జనసేన పార్టీలో కాపులు ఉంటే తప్పేంటని.. రాజకీయ పార్టీలన్న తర్వాత అన్ని కులాల వాళ్లు ఉంటారన్నారు.చిన్న, చిన్న విషయాలు చెప్పొద్దని పవన్ తమతో అంటారని వివరించారు. పవన్ కళ్యాణ్ ఏది ఉన్నా ముక్కుసూటిగా మాట్లాడతారని.. తాను కొన్ని సందర్భాల్లో ఉన్న వాస్తవాలు చెబుతానన్నారు. కూటమిని ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో కొన్ని అంశాలను ప్రస్తావించకపోవడమే మంచిదన్నారు.

# గంజాపై పటిష్ట చర్యలు తగ్గేదేలే అన్న హోంమంత్రి



**అమరావతి, సెప్టెంబర్ 25:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. గతంలో పోలీసులను అతిగా ఉపయోగించడం జరిగిందని.. దానికి నిదర్శనమే 151 నుంచి 11 సీట్లకు జగన్ మోహన్ రెడ్డి పడిపోయారని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తోపాటు పలువురుపై పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు.గతంలో విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. అప్పట్లో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉండేవని.. చివరకు స్కూలు బ్యాగుల్లోకీ గంజాయి చేరిపోయిందన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమే అని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు.జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు. మెడికల్ షాపులలో డ్రగ్స్‌కు సంబంధించినవి దొరుకుతున్నాయని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బడ్డీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత ఐదేళ్లు మహిళల క్యారెక్టర్‌ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, చైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి.. ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజేశారుజగన్ ఓ ఆర్గనైజ్డ్ క్రిమినల్..ఫోరెన్సిక్ కేసులు 25వేలు పెండింగ్‌లో ఉంటే కూటమి వచ్చాక వాటిని 1600కి తగ్గించగలిగామని తెలిపారు. ఇప్పుడు కన్విక్షన్ రేటు కూడా పెరిగిందన్నారు. సోషల్ మీడియా ఎంత మంచికి ఉపయోగించినా ఇప్పుడు చెడుకూ ఉపయోగిస్తున్నారని అన్నారు. జగన్ ఓ ఆర్గనైజ్డ్ క్రిమినల్ అని సాక్షాత్తూ చంద్రబాబు చెప్పారన్నారు. సోషల్ మీడియాలో కావాలని ఫేక్ పేర్లతో కులాలు మార్చుకొని మరీ పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లోకి వచ్చిన పాపానికి మన పిల్లలు కూడా మాట పడాల్సి వస్తోందని ఫైర్ అయ్యారు. డిప్యూటీ సీఎం పిల్లల గురించి కూడా ఇష్టానుసారంగా పోస్టులు పెట్టారని ఆగ్రహించారు.నా దృష్టికి తీసుకురండి: హోంమంత్రిజర్నలిస్టులు, అమరావతి మహిళలపైనా అనేక కేసులు అప్పట్లో పెట్టారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి భార్య, ఓ ముఖ్యమంత్రి కుమార్తెను అన్న మాటలే ప్రజల్లో మార్పునకు కారణమని చెప్పవచ్చన్నారు. సభ్యులకు చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని తనకు అర్థం అవుతోందని.. వాటిని తన దృష్టికి తీసుకువస్తే సరిచేస్తామని హోంమంత్రి పేర్కొన్నారు.

# వైసీపీ అరాచకాలపై సీఎం చంద్రబాబు సంచలన ఆరోపణలు



**అమరావతి, సెప్టెంబర్ 25:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు– సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ట అంటూ ఫైర్ అయ్యారు.ఎన్నో వేధింపులు.యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారు' అని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు సీఎం.అందరిపైనా కేసులే.గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయా రని. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.వారినే భయపెట్టేశాత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడిం మాస్టర్ అలాంటి వాళ్లను వీళ్లు బయపెట్టారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు.

# శాంతిభద్రతలపై చర్చ అయ్యన్న కీలక కామెంట్స్



**అమరావతి, సెప్టెంబర్ 25:** రాష్ట్రంలో శాంతిభద్రతలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలు కోస్తాం. రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా. ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరా గాంధీ వంటి మహనాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకు రారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... కృశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంతమంది సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్ లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకు వెళ్లారు.. ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లా డలేను.. అయినా మాట్లాడాలి అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ అయ్య న్నపాత్రుడు పిలుపునిచ్చారు.కాగా.. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డు పై హత మార్చారని తెలిపారు. అందుకనే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

# మంత్రి సమాధానంతో అసంతృప్తి మండలి నుంచి బొత్స వాకౌట్



**అమరావతి, సెప్టెంబర్ 25:** ఏపీ శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను , ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు.అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మర్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యో గుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు పీఆర్సీ నియామకంపై చర్యలు తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# ఉద్యోగులపై జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది



**అమరావతి , సెప్టెంబరు 25 :** పీఆర్సీ పునర్నిర్మాణం బకాయిల చెల్లింపు అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో (గురువారం) ప్రశ్నోత్తరాలు జరిగాయి. ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహారించిందని ఆరోపించారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మును సైతం జగన్ ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడేసిందని విమర్శించారు. ఇప్పుడు వైసీపీ నేతలు ఉద్యోగుల విషయంలో దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం అమలు చేయకుండా జగన్ ప్రభుత్వం మోసం చేసిందని ఆక్షేపించారు. ఎన్నికల వాగ్దానాలను గుర్తుపెట్టుకుని అమలు చేసి ఉంటే వైసీపీకి సింగిల్ డిజిట్ వచ్చేది కాదని చెప్పుకొచ్చారు మంత్రి పయ్యావుల కేశవ్.గత జగన్ ప్రభుత్వం 94 కేంద్ర ప్రభుత్వ పథకాల సొమ్మునూ ఇతర అవసరాలకు వాడేసిందని గుర్తుచేశారు. ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుందని ఉద్ఘాటించారు.కరోనా పేరు చెప్పి గత జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన దానికంటే ఎక్కువ నిధులు తీసుకుందని వివరించారు మంత్రి పయ్యావుల కేశవ్.రెండేళ్లుగా రావాల్సిన రెవెన్యూ లోటు మొత్తాన్ని కరోనా పేరు చెప్పి ముందే ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. రూ.40 వేల కోట్ల అదనంగా వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి తీసుకుంటున్నామని వివరించారు. 2024 నుంచి 2025 మధ్యలో ఉద్యోగులకు సంబంధించి రూ. 11,496 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. 2025నుంచి 2026లో ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు రూ.3,549 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపీఆర్సీ నియామకంపై సరైన సమయంలోనిర్ణయం తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# రౌఫ్, ఫర్హాన్‌పై ఫిర్యాదు చేసిన బీసీసీఐ



దుబాయ్: ఆసియాకప్‌లో గత ఆదివారం సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భాగంగా ఇండియా, పాకిస్థాన్ జట్లు తలపడిన విషయం తెలిసిందే.ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు హరీస్ రౌఫ్, షాహిబ్జాద ఫర్హాన్ ప్రవర్తించిన తీరును భారత్ ఖండించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ వద్ద అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసింది. బుధవారం రోజున ఆ ఫిర్యాదు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీకి ఈమెయిల్ ద్వారా ఆ ఫిర్యాదు చేశారు. ఒకవేళ లిఖితపూర్వకంగా ఫర్హాన్, రౌఫ్‌లు ఆ ఆరోపణలను ఖండిస్తే అప్పుడు ఐసీసీ దీనిపై దర్యాప్తు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ ముందు ఆ ఇద్దరూ విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా ఐసీసీ ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు వ్యతిరేకంగా అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి సంఘీభావంగా పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని కెప్టెన్ సూర్య పేర్కొన్న విషయం తెలిసిందే. సూర్య చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఉన్నట్లు పీసీబీ ఆరోపించింది.సెప్టెంబర్ 21వ తేదీన జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ బౌండరీ లైన్ వద్ద రౌఫ్ కొన్ని సంకేతాలు చేశాడు. చేతి వేళ్లతో 6-0 చూపిస్తూ, విమానాలు కూలినట్లు సంజ్ఞ చేశాడు. గిల్, అభిషేక్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగాడు. ఇదే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన ఫర్హాన్.. సెలబ్రేషన్‌లో భాగంగా తన బ్యాట్‌తో గన్ ఫైరింగ్ చేస్తున్నట్లు ఫోజు పెట్టాడు. ఐసీసీ ముందు ఆ ఇద్దరు ప్లేయర్లు వివరణ ఇవ్వకుంటే వాళ్లు ప్రవర్తనా నియమావళి కింద శిక్ష ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి.ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ చైర్మెన్ మోషిన్ నఖ్వీ కూడా బుధవారం తన ఎక్స్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశాడు. క్రిస్టియానా రోనాల్డోకు చెందిన స్లో మోషన్ వీడియోను పోస్టు చేశారు. విమానం అకస్మాత్తుగా కూలుతున్నట్లు ఆ వీడియోలో రోనాల్డ్ సంకేతం ఇస్తాడు. రౌఫ్ కూడా ఇలాంటి సంజ్ఞ చేశాడు.

# ఫైనల్లో భారత్ బంగ్లాపై ఘన విజయం



దుబాయ్: ఆసియా కప్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. టోర్నీలో అపజయమెరుగని టీమ్‌ఇండియా ..మరో మ్యాచ్ మిగిలుండగానే ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. బుధవారం జరిగిన సూపర్-4 పోరులో భారత్ 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత టీమ్‌ఇండియా 20 ఓవర్లలో 168/6 స్కోరు చేసింది. అభిషేక్‌శ ర్మ(37 బంతుల్లో 75, 6ఫోర్లు, 5సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, హార్దిక్ పాండ్యా(38) ఆఖర్లో చెలరేగాడు. రిషాద్(2/27) రెండు వికెట్లు తీశాడు. లక్ష్యఛేదనలో బంగ్లా 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. సైఫ్ హసన్(51 బంతుల్లో 69, 3ఫోర్లు, 5సిక్స్‌లు) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. కుల్దీప్‌యాదవ్ (3/18), బుమ్రా (2/18), వరుణ్ (2/29) జట్టు విజయంలో కీలకమయ్యారు.అభిషేక్ ధమాకా:టోర్నీలో సూపర్‌ఫామ్ మీదున్న అభిషేక్‌శర్మ మరోమారు అదరగొట్టాడు. ఆరు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న అభిషేక్..మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. మరో మూడు బంతుల తేడాతో కీపర్ జేకర్ అలీ క్యాచ్ విడిచిపెట్టడంతో అభిషేక్‌కు రెండో సారి లైఫ్ వచ్చింది. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ మంచి పరిణతి కనబరిచాడు. నసుమ్ నాలుగో ఓవర్‌లో వరుస బంతుల్లో గిల్ ఫోర్, సిక్స్‌తో విరుచుకుపడగా, తానేం తక్కువ కాదన్నట్లు అభిషేక్ బ్యాటు ఝులిపిస్తూ సిక్స్ కొట్టడంతో 21 పరుగులు వచ్చాయి. మరుసటి ఓవర్‌లో ముస్తాఫిజుర్‌కు సిక్స్‌తో స్వాగతం పలికిన అభిషేక్ మరో సిక్స్‌తో ఆకట్టుకున్నాడు. తన దూకుడును మరో స్థాయికి తీసుకెళుతూ ఈ యువ బ్యాటర్ నాలుగు ఫోర్లతో 17 పరుగులు పిండుకోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్‌ఇండియా వికెట్ నష్టపోకుండా 72 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన రిషాద్ హుస్సేన్ బౌలింగ్‌లో తొలి బంతిని ఫోర్‌గా బాదిన గిల్ మూడో బంతికి ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ప్రమోషన్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివమ్ దూబే(2) తీవ్ర నిరాశపరిచాడు. స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుంటాడనుకున్న దూబే..రిషాద్ బౌలింగ్‌లో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో అభిషేక్ 25 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్..అభిషేక్‌కు జతకలిశాడు. వీరిద్దరు ఇన్నింగ్స్ చక్కదిద్దుతారు అనుకున్న తరుణంలో ముస్తాఫిజుర్ 12వ ఓవర్‌లో అభిషేక్..రిషాద్ సూపర్ ఫీల్డింగ్‌తో రనౌట్ అయ్యాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి సూర్య కూడా ఔట్ కావడంతో టీమ్‌ఇండియా 114కు నాలుగు వికెట్లు కోల్పోయింది. తిలక్‌వర్మ(5) ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. శాంసన్ కంటే ముందు వచ్చిన అక్షర్‌పటేల్(10 నాటౌట్) జిడ్డుగా ఆడగా, ఉన్నంతసేపు హార్దిక్‌పాండ్యా ట్రేడ్‌మార్క్ షాట్లు ఆడటంతో టీమ్‌ఇండియాకు పోరాడే స్కోరు దక్కింది. తొలి 10 ఓవర్లలో 96 పరుగులు చేసిన టీమ్‌ఇండియా..బంగ్లా కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చివరి 10 ఓవర్లలో 72 బంగ్లాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. బుమ్రా వేసిన రెండో ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన తంజిద్ హసన్ (1)..దూబేకు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పర్వేజ్‌తో కలిసి సైఫ్ హసన్..భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. వరుణ్ 5వ ఓవర్‌లో మూడు ఫోర్లతో 13 పరుగులతో జోరు ప్రదర్శించాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన కుల్దీప్..పర్వేజ్‌ను ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 42 పరుగుల పార్టనర్‌షిప్‌నకు బ్రేక్ పడింది. హృదయ్(7) ఊరించే బంతితో అక్షర్ పటేల్ బోల్తా కొట్టించగా, షమీమ్ హుస్సేన్(0)ను వరుణ్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సైఫ్ దూకుడు తగ్గించలేదు. ఈ క్రమంలో పలుమార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న సైఫ్ 36 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. సూర్యకుమార్ సూపర్‌త్రోతో అలీ(4) రనౌట్ కాగా, బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. సైఫ్‌ను బుమ్రా పెవిలియన్ పంపగా, తిలక్ బౌలింగ్‌లో ముస్తాఫిజుర్(6) ఆఖరి వికెట్‌గా ఔటయ్యాడు.

# రోహిత్, కోహ్లి ఎక్కడ



క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా ఆస్ట్రేలియావన్డే సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుకున్నట్లుగానే విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా తరఫున ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జరగబోయే వన్డే సిరీస్‌కు టీమ్ ఇండియాలో అభిషేక్ శర్మకు చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది.ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లి, రోహిత్ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది.మొదటి వన్డేకు ఇండియా స్క్వాడ్శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్రెండో, మూడో వన్డేలకు ఇండియా స్క్వాడ్శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్.ఇరానీ కప్ కారణంగా ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లి, రోహిత్ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు , తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్టార్ ప్లేయర్స్ గైర్హాజరుఈ ఇండియా జట్టులో రజత్ పటీదార్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ వంటి ప్రముఖ యువ ఆటగాళ్ల పేర్లు లేకపోవడానికి ప్రధాన కారణం ఇరానీ కప్. కాగా అక్టోబర్ 1 నుంచి ఇరానీ కప్ ప్రారంభం కానుండగా, ఈ ఆటగాళ్లు రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్‌లో ఉన్నారు. రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు రజత్ పటీదార్ కెప్టెన్‌గా, రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్రజత్ పటీదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వ రన్, ఆర్యన్ జుయాల్, రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్, తనుష్ కొటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాశ్ దీప్, అన్షుల్ కంబోజ్, సారంగ్. ఈ విధంగా బీసీసీఐ సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇస్తూ, యువ ఆటగాళ్లకు జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను నిరూపించుకునేఅవకాశాన్ని ఇచ్చింది.

# వైన్స్ షాప్ టెండర్స్‌కు తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ దరఖాస్తుల స్వీకరణ ఎప్పటినుంచంటే




తెలంగాణలో కొత్త వైన్స్ షాప్స్ కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు దుకాణాల కేటాయింపునకు సంబంధించి టెండర్ ప్రక్రియ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. శుక్రవారం(సెప్టెంబర్ 26) నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిన కొత్త వైన్స్ షాపులను కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. దరఖాస్తు ఫీజును గతం కంటే లక్ష రూపాయలను పెంచుతూ.. రూ.3లక్షలుగా నిర్ణయించారు. దుకాణాల కేటాయింపులో కులాల వారీగా రిజర్వేషన్లు కల్పించారు. గౌడ్ లకు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. జిల్లా కలెక్టర్ల సమక్షంలో రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను నిర్ధారించారు. 5వేల జనాభా కలిగిన గ్రామాలకు 50లక్షల రూపాయలు లైసెన్స్ ఫీజుగా నిర్ణయించారు. 5000 నుంచి 50వేల జనాభా కలిగిన ప్రాంతాలకు రూ.55లక్షలు, 50వేల నుంచి 1లక్ష జనాభా వరకు రూ. 60లక్షలు, 1లక్ష నుంచి 5లక్షల వరకు జనాభాకు కలిగిన ఏరియాలకు రూ.65లక్షలు, 5లక్షల నుంచి 20లక్షల జనాభాకు రూ.85 లక్షలు, 20లక్షల పైచిలుకు జనాభా కలిగిన ప్రాంతంలోని వైన్స్ షాపులకు రూ.1కోటి 10లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆరు విడతలుగా చెల్లించే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,620 రిటైల్ అవుట్‌లెట్‌లకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలంగాణ ఎక్సైజ్ శాఖ పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందుగానే కొత్త వైన్స్ షాప్ టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా కేటాయించనున్నారు. ప్రస్తుతం 2023-25 దుకాణాల లైసెన్స్ గడువు ఈ ఏడాది నవంబరు 30తో ముగియనుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ4 వైన్ షాపులు 2,620 వరకు ఉన్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 690 మద్యం దుకాణాలున్నాయి. కేవలం వైన్స్ షాపు దరఖాస్తుల ద్వారానే రూ.3,500 కోట్ల మేర ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న రూ.2 లక్షల దరఖాస్తు ఫీజును రూ.3లక్షలకు పెంచారు. కొత్త మద్యం పాలసీ అమలు చేస్తే.. కేవలం 30 రోజుల వ్యవధిలోనే ప్రభుత్వానికి లైసెన్స్ ఫీజుల ద్వారా 30 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు.

# మీ ఫైనాన్షియల్ గోల్ ఏంటి దాన్ని రీచ్ అయ్యేందుకు ఇలా చేస్తున్నారా




పెళ్లి, సొంత ఇల్లు, కారు.. ఇలా చాలామందికి చాలారకాల అవసరాలు కోరికలు ఉంటాయి. వీటికి కావల్సిన డబ్బుని అనుకున్న టైంలో సంపాదించాలంటే దానికి సరైన ప్లానింగ్ అవసరం. మరి అది ఎలా ఉండాలో ఇప్పుడు చూద్దాం.షార్ట్‌కట్స్ వద్దుత్వరగా డబ్బు సంపాదించాలనే కోరికతో కొంతమంది షార్ట్ కట్ దారులు వెతుకుంటారు. ఇలాంటి దారుల వల్ల మరింత ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి డబ్బు సంపాదించడం కోసం మీకున్న స్కిల్స్‌పై మాత్రమే ఆధారపడాలి అనేది నిపుణుల సూచన. డబ్బు సంపాదించడానికి ఉద్యోగం, వ్యాపారం వంటివి మాత్రమే ప్రధానమైన దారులుగా ఎంచుకోవాలి. ఇక వస్తున్న డబ్బుని రెట్టింపు చేయడం కోసం సేవింగ్స్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి ఆప్షన్స్ ఎంచుకోవాలి.మీ డబ్బుని మీరే.వీలైనంత త్వరగా ఫైనాన్షియల్ గోల్ రీచ్ అవ్వాలంటే ఖర్చులు తగ్గించడం కూడా నేర్చుకోవాలి. ఖర్చుల్ని వీలైనంత తగ్గించుకుని మిగిలిన డబ్బుని సేఫ్ ఆప్షన్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా సేవింగ్స్ చేయాలి. డబ్బుని నిర్వహించే పనిని వేరొకరిపై పెట్టకూడదనేది నిపుణుల సలహా. ఎవరి డబ్బుని వారే ఖర్చు చేస్తుంటే దానిపై వారికి పూర్తి కంట్రోల్ ఉంటుంది. అయితే పెట్టుబడులు, సేవింగ్స్ వంటి విషయాల్లో నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.సెకండ్ ఇన్‌కమ్ఫైనాన్షియల్ గోల్‌ని త్వరగా రీచ్ అవ్వాలంటే రెండో ఇన్‌కమ్ సోర్స్ కూడా క్రియేట్ చేసుకోవాలి. ఖాళీ సమయాల్లో ఏదైనా స్కిల్ లేదా ఆర్ట్ వంటివి నేర్చుకుని పార్ట్ టైం జాబ్ లేదా ఫ్రీలాన్స్ జాబ్స్ వంటివి చేయొచ్చు. ట్యూషన్స్ చెప్పడం, క్రాఫ్ట్స్ చేసి అమ్మడం, దుస్తులు డిజైన్ చేయడం వంటివి. ఓపికగా..ఇక చివరిగా ఎక్కువ డబ్బు సంపాదించాలి అనుకున్నప్పుడు దానికి తగినంత సమయం ఇవ్వాలి. మ్యూచువల్ ఫండ్స్ వంటి ఇన్వెస్ట్‌మెంట్స్ అయినా ఇతర పెట్టుబడులు అయినా ఐదు నుంచి పదేళ్ల వ్యవధిలో మాత్రమే మంచి రిటర్న్స్ ఇస్తాయి అన్న విషయం గుర్తుంచుకోవాలి. తక్కువ సమయంలో డబ్బు సమకూరడం అంత ఈజీ కాదు. కాబట్టి కొంత టైం పెట్టుకుని అప్పటివరకూ ఓపికతో వెయిట్ చేయాలి.పెళ్లి, సొంత ఇల్లు, కారు.. ఇలా చాలామందికి చాలారకాల అవసరాలు కోరికలు ఉంటాయి. వీటికి కావల్సిన డబ్బుని అనుకున్న టైంలో సంపాదించాలంటే దానికి సరైన ప్లానింగ్ అవసరం. మరి అది ఎలా ఉండాలో ఇప్పుడు చూద్దాం.షార్ట్‌కట్స్ వద్దుత్వరగా డబ్బు సంపాదించాలనే కోరికతో కొంతమంది షార్ట్ కట్ దారులు వెతుకుంటారు. ఇలాంటి దారుల వల్ల మరింత ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి డబ్బు సంపాదించడం కోసం మీకున్న స్కిల్స్‌పై మాత్రమే ఆధారపడాలి అనేది నిపుణుల సూచన. డబ్బు సంపాదించడానికి ఉద్యోగం, వ్యాపారం వంటివి మాత్రమే ప్రధానమైన దారులుగా ఎంచుకోవాలి. ఇక వస్తున్న డబ్బుని రెట్టింపు చేయడం కోసం సేవింగ్స్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి ఆప్షన్స్ ఎంచుకోవాలి.మీ డబ్బుని మీరే.వీలైనంత త్వరగా ఫైనాన్షియల్ గోల్ రీచ్ అవ్వాలంటే ఖర్చులు తగ్గించడం కూడా నేర్చుకోవాలి. ఖర్చుల్ని వీలైనంత తగ్గించుకుని మిగిలిన డబ్బుని సేఫ్ ఆప్షన్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా సేవింగ్స్ చేయాలి. డబ్బుని నిర్వహించే పనిని వేరొకరిపై పెట్టకూడదనేది నిపుణుల సలహా. ఎవరి డబ్బుని వారే ఖర్చు చేస్తుంటే దానిపై వారికి పూర్తి కంట్రోల్ ఉంటుంది. అయితే పెట్టుబడులు, సేవింగ్స్ వంటి విషయాల్లో నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.సెకండ్ ఇన్‌కమ్ఫైనాన్షియల్ గోల్‌ని త్వరగా రీచ్ అవ్వాలంటే రెండో ఇన్‌కమ్ సోర్స్ కూడా క్రియేట్ చేసుకోవాలి. ఖాళీ సమయాల్లో ఏదైనా స్కిల్ లేదా ఆర్ట్ వంటివి నేర్చుకుని పార్ట్ టైం జాబ్ లేదా ఫ్రీలాన్స్ జాబ్స్ వంటివి చేయొచ్చు. ట్యూషన్స్ చెప్పడం, క్రాఫ్ట్స్ చేసి అమ్మడం, దుస్తులు డిజైన్ చేయడం వంటివి.ఓపికగా.

# వరుసగా నాలుగో రోజూ నష్టాలే టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగుతుండడంతో దేశీయ సూచీలు వరుసగా నాలుగో రోజు కూడా నేల చూపులు చూస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు హెచ్1బీ వీసాల విషయంలో తీసుకున్న నిర్ణయం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి బలహీనపడడం, ఇండియన్ ఈక్విటీ మార్కెట్లు ఓవర్ వెయిట్ జోన్‌లో ఉన్నట్లు హెచ్ఎస్‌బీసీ ప్రకటించడం దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను ఎదుర్కొంటు న్నాయి (బుధవారం ముగింపు (81, 715)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 150 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఒక దశలో లాభాల్లోకి వచ్చింది. ఆ తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు భారీగా నష్టపోయాయి. బ్యాంకింగ్, వాహన, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను ఉపసంహరించుకోవడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి.వెంటనే నష్టాల్లోకి జారుకుంది. ప్రస్తుతం ఉదయం 10:40 గంటల సమయంలో సెన్సెక్స్ 185 పాయింట్ల నష్టంతో 81, 529 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 51 పాయింట్ల నష్టంతో 25, 004 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో ఆయిల్ ఇండియా, కేపీఐటీ టెక్, కేఫిన్ టెక్, వేదాంత, టిటాగర్ రైల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి టాటా మోటార్స్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఇన్ఫో ఎడ్జ్, పేటీఎమ్, ట్యూబ్ ఇన్వెస్ట్‌మెంట్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 53 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 33 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.64గా ఉంది.

# పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' మూవీ రివ్యూ

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కళ్యాణ్‌నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా మొదటగా విడుదలైంది. అయితే భారీ అది ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలంతా గ్యాంగ్ స్టర్ డ్రామా 'ఓజీ' మీదనే ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి 'హరిహర వీరమల్లు' సినిమా కంటే కూడా మొదటి నుండి 'ఓజీ' మీదనే అందరికీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కోసమే కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఈ సినిమా జనం ముందుకు వచ్చింది. మరి యంగ్ డైరెక్టర్ సుజీత్ తో డీవీవీ దానయ్య నిర్మించిన 'ఓజీ' వారి అంచనాలకు తగ్గట్టుగా ఉందో లేదో తెలుసుకుందాం.ఓజెస్ గంభీర (పవన్ కళ్యాణ్) జపాన్ లో ఓ దాడి నుండి తప్పించుకుని యుక్తవయసులో ఇండియాకు షిప్ లో బయలుదేరతాడు. అందులో సత్యా దాదా (ప్రకాశ్ రాజ్)పై అటాక్ జరిగితే... ఓజీ రక్షిస్తాడు. దాంతో సత్యదాదా ఓజీని తనతో పాటు ముంబై తీసుకెళ్ళిపోతాడు. అక్కడ అండర్ వరల్డ్ డాన్ గా సత్యాదాదా పేరు తెచ్చుకుంటాడు. అతనికి కుడి భుజంగా ఓజీ నిలుస్తాడు. ఓ హార్బర్ ను బేస్ చేసుకుని సత్యదాదా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తాడు. ఇద్దరు కొడుకులున్న సత్య దాదా ఓజీని తన మూడో కొడుకుగా భావిస్తుంటాడు. అయితే అనుకోని అవాంతరం కారణంగా సత్య దాదా కుటుంబాన్ని వీడి ఓజీ అజ్ఞాతంలోకి వెళ్ళిపోతాడు. అక్కడ డాక్టర్ కన్మణి (ప్రియాంక అరుల్ మోహన్) ని పెళ్ళి చేసుకుంటాడు. ఎప్పుడైతే ఓజీ ముంబైని విడిచి వెళ్ళిపోతాడో అప్పుడు సత్యాదాదా ఒకప్పటి స్నేహితుడైన పొలిటీషియన్ మిరాజ్ కర్ (తేజ్ సప్రూ) కొడుకులు జిమ్మీ (సుదేవ్ నాయర్), ఓమీ (ఇమ్రాన్ హష్మీ) అండర్ వరల్డ్ పై పట్టు బిగించే ప్రయత్నం చేస్తారు. ఈ సమయంలో కొడుకులిద్దరినీ పోగొట్టుకున్న సత్య దాదాకు ఓజీ అవసరం పడుతుంది. మరి సత్యా దాదా కోసం ఓజీ తిరిగి ముంబైకి వచ్చాడా? మిరాజ్ కర్ కొడుకులకు ఓజీ ఎలా బుద్ధి చెప్పాడు? ముంబై అండర్ వరల్డ్ ను ఒకప్పుడు గడగడలాడించిన ఓజీ అసలు ఎందుకు అజ్ఞాతం లోకి వెళ్ళాల్సి వచ్చింది? చేయని తప్పుకు ఓజీ తనకు తానే ఎందుకు శిక్ష వేసుకున్నాడు? దాని పర్యవసానం ఏమిటనేది? మిగతా కథ.ముంబై అండర్ వరల్డ్ నేపథ్యంలో గడిచిన యాభై యేళ్ళలో వివిధ భాషల్లో ఎన్నో




సినిమాలు వచ్చాయి. ఆ రకంగా చూస్తే 'ఓజీ' కోసం సుజీత్ రాసుకున్న కథేమీ కొత్తది కాదు. ఈ నేపథ్యంలో అనేక కథలు వచ్చాయి. అయితే... హీరో, విలన్ తో పాటు ఇతర పాత్రలకు సుజీత్ ఇచ్చిన ఎలివేషన్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. జపాన్ లో కథ మొదలు కావడంతో ఏదో కొత్త విషయాన్ని సుజీత్ చెప్పబోతున్నాడనే భావన ఆడియెన్స్ కు కలుగుతుంది. జపాన్ నుండి ముంబై మహా నగరానికి వచ్చిన తర్వాత సత్యదాదా నేర సామ్రాజ్యాన్ని ఓజీ విస్తరింప చేయడం, పేరరల్ గవర్నమెంట్ ను నడింపించే వరకూ అది వెళ్ళడం ఆసక్తికరంగా ఉంది. రొటీన్ అండర్ వరల్డ్ స్టోరీగా ఇది పైకి కనిపించినా... సుజీత్ తనదైన మార్క్ స్క్రీన్ ప్లే తో లేయర్స్ గా ఈ కథను నడిపిన తీరు ఆకట్టుకుంటుంది. సత్యా దాదా కుటుంబానికి ఓజీ దూరం కావడం, అజ్ఞాతంలో అతను గడిపిన జీవితం, భార్యతో అనుబంధం, కూతురు కోసం పరితపించే సన్నివేశాలు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటాయి. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ సాగే బ్లడ్ షెడ్ ఒకింత అసహనానికి గురి చేసినా... షార్ప్ ఎడిటింగ్ కారణంగా అదేమంత పెద్ద అవరోధంగా అనిపించదు. 1993లో ముంబై నగరాన్ని కుదిపేసిన బాంబ్ బ్లాస్ట్ ఇన్సిడెంట్ ను జ్ఞప్తికి తెచ్చేలా ఈ కథను సుజీత్ రాసుకున్నాడు. క్యారెక్టర్స్ ఎలివేషన్స్ మీద పెట్టిన శ్రద్ధ సుజీత్ అండ్ టీమ్ స్టోరీ మీద పెట్టలేదని తెలిసిపోతోంది. కథ మరింత బలంగా ఉండి ఉంటే 'ఓజీ' రేంజ్ మరింత పెరిగి ఉండేది.నటీనటుల విషయానికి వస్తే... పవన్ కళ్యాణ్ ఎంట్రీ కాస్త ఆలస్యంగా జరిగినా... స్టోరీలో మిక్స్ చేసిన విధానం ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటుంది. పవన్ కళ్యాణ్ తెర మీద కనిపించే ప్రతి సీన్ 'హై' లో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దాంతో ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయం. నాన్ చాక్ తో పవన్ కళ్యాణ్ చేసే ఫస్ట్ ఫైట్ చూస్తే... కెరీర్ ప్రారంభంలో పవన్ చేసిన యాక్షన్ సీన్స్ గుర్తొస్తాయి. అలానే క్లయిమాక్స్ లో చేతిలోకి తీసుకునే ఆయుధానికి 'జానీ' పేరు పెట్టడం కూడా ఫాన్స్ కు గూస్ బంప్స్ తెప్పించేదే. ఈ సినిమాలో పవన్ తర్వాత ఖచ్చితంగా మాట్లా డాల్సింది శ్రియారెడ్డి గురించి. సత్యా దాదా కోడలిగా పౌరుషానికి ప్రతీక అన్నట్టుగా శ్రియారెడ్డి... గీత పాత్రను పోషించింది. అండర్ వరల్డ్ డాన్ పాత్రలు ప్రకాశ్ రాజుకు కొట్టినా పిండే అయినా... మరింత మెచ్యూరిటీ తో దీన్ని పోషించారు. ఇమ్రాన్ హష్మీ స్క్రీన్ ప్రెజెన్స్ సూపర్. ఈ మధ్య వచ్చిన 'రజాకార్' మూవీలో సర్దార్ పటేల్ గా నటించిన తేజ్ సప్రూ ప్రధాన ప్రతినాయకుడిగా యాక్ట్ చేశారు. ప్రియాంక అరుల్ మోహన్ కు లిమిటెడ్ స్క్రీన్ స్పేస్ లభించినా... మెరుగైన నటన ప్రదర్శించింది. ఇతర ప్రధాన పాత్రలను సుదేవ్ నాయర్, అర్జున్ దాస్, అభిమన్యుసింగ్, 'కిక్' శ్యామ్, వెంకట్, హరీశ్ ఉత్తమన్, ఉపేంద్ర లిమాయే, శుభలేఖ సుధాకర్ తదితరులు పోషించారు. అజయ్ ఘోష్, జీవా, రాహుల్ రవీంద్రన్, సుహాస్, శ్రీకాంత్ అయ్యంగార్, సమ్మెట గాంధీ కూడా తెర మీద కనిపిస్తారు. జాకీష్రాఫ్ ఒకే ఒక్క సీన్ లో మెరపులా మెరిశాడు.బేసికల్ గా ఓజీ సినిమాను నిలబెట్టింది నటీనటులే కాదు... చీఫ్ టెక్నీషియన్స్ కూడా. తమన్ ఎప్పటి లానే తన ఆర్. ఆర్.తో కట్టి పడేశాడు. పవన్ కళ్యాణ్ తో తను వర్క్ చేసిన 'వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో' సినిమాలకు మించి పోయేలా నేపథ్య సంగీతం అందించాడు. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస బెస్ట్ సినిమాటోగ్రఫీ అందించారు. నవీన్ నూలీ తన ఎడిటింగ్ తో మెస్మరైజ్ చేశాడు. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. డీవీవీ దానయ్య ఖర్చుకు వెనకాడలేదనే విషయం ప్రతి ఫ్రేమ్ లో తెలుస్తోంది. సుజీత్ ఓ ఫ్యాన్ బోయ్ గా ఈ సినిమాను తీశాడనేది అర్థమౌతోంది. ఓపెనింగ్ నుండి ఎండింగ్ వరకూ నాన్ స్టాప్ గా సాగే యాక్షన్ సీన్స్ ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఏ మేరకు అలరిస్తాయో చెప్పలేం కానీ యాక్షన్ మూవీస్ ఇష్టపడే వారికి 'ఓజీ' దసరా డబుల్ ధమాకా అని చెప్పొచ్చు.ట్యాగ్ లైన్: ఓజీ ఊచకోత!రేటింగ్ : 3/5

# 'ఓజీ' షోలో విషాదం థియేటర్‌లో స్పీకర్లు కూలి అభిమానులకు తీవ్ర గాయాలు

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు.ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం



థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# బాక్సాఫీస్ వద్ద ఓజీ సంచలనం పవన్ ఫ్యాన్స్‌కు కిక్కిచ్చిన డైరెక్టర్.

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ మూవీ దూసుకుపోతుంది. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాకు ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. డైరెక్టర్ సుజీత్ రూపొందించిన ఈ మూవీపై పవన్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం తర్వాత పవన్ నుంచి వచ్చిన పవర్ ఫుల్ గ్యాంగ్స్ మూవీ. ఇందులో ప్రియాంక మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, ఇమ్రాన్ హష్మీ కీలకపాత్రలు పోషించారు. ఈ సినిమాకు థమన్ అందించిన మ్యూజిక్ అదిరిపోయిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఓజీ సినిమా డైరెక్టర్ సుజీత్ గురించి తెగ సెర్చ్ చేస్తున్నారు. ఓజీ వెనుక మాస్టర్ మైండ్.. సుజీత్ బ్యాగ్రౌండ్ ఏంటీ.. ? కేవలం స్టార్ హీరోలతోనే సినిమాలు చేస్తూ వరుస హిట్స్ అందుకుంటున్నారు. 11 సంవత్సరాల లో కేవలం మూడు సినిమాలు మాత్రమే తెరకెక్కించారు.డైరెక్టర్ సుజీత్.. అచ్చ తెలుగబ్బాయి. పుట్టింది అనంతపురంలో.. చెన్నైలో ఫిల్మ్ కోర్స్ చేశాడు. చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఆసక్తి. దీంతో 17 ఏళ్లకే షార్ట్ ఫిల్మ్ తీయడం స్టార్ట్ చేశారు. పూరి జగన్నాథ్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేయాలనుకున్నారు. కానీ అలా జరగలేదు. దీంతో సొంతంగా షార్ట్ ఫిల్మ్ తీయడం ప్రారంభించారు. 30 వరకు షార్ట్ ఫిల్మ్ తీశారు. ఓ తెలుగు ఛానల్ నిర్వహించిన కాంటెస్ట్ లో రన్



రాజా రాన్ అనే షార్ట్ ఫిల్మ్ తో విజేతగా నిలిచారు.ఆ తర్వాత యూవీ క్రియేషన్ నుంచి అతడికి ఆఫర్ వచ్చింది. ముందుగా వాళ్లకు లవ్ స్టోరీ చెప్పగా.. దానిని పక్కనపెట్టేశారు. దీంతో బాధతో ఇంటికి వెళ్తున్న సమయంలో ఓ కథ మైండ్ కు తట్టింది. కట్ చేస్తే ఆ మూవీ సూపర్ హిట్ అయ్యింది. అదే రన్ రాజా రన్.ఈ సినిమా ఈ తర్వాత ప్రభాస్ హీరోగా సాహో సినిమాను తెరకెక్కించారు. మేకింగ్ పరంగా హాలీవుడ్ రేంజ్ లో రూపొందించారు. కానీ మూవీకి అంతగా రెస్పాన్స్ రాలేదు. ఆ తర్వాత బాలీవుడ్ నుంచి వరుస ఆఫర్స్ వచ్చాయి. కాని కొన్ని కారణాలతో అక్కడ సినిమా చేయలేకపోయాడు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి కాల్ రావడంతో .. సొంత కథతో సినిమాను రూపొందించారు. అదే ఓజీ. 2022లో మొదలైన ఈ మూవీ.. దాదాపు మూడేళ్లు షూటింగ్ జరుపుకుంది. ఈ సినిమా మొత్తం ఓజాస్ గంభీర (పవన్ కళ్యాణ్) పాత్ర చుట్టూ కథ తిరుగుతుంది.పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. 2020లో ప్రవల్లిక అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. ఆమె హైదరాబాద్ లో డెంటిస్ట్. ప్రస్తుతం సుజీత్, పవన్ కాంబోలో వచ్చి ఓజీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ అందుకుంటుంది. ముఖ్యంగా ఇందులో పవన్ ఎలివేషన్ సీన్స్ అదిరిపోయాయి.


# సమంత ధరించిన లగ్జరీ వాచ్ చూశారా రేటు ఎంతో తెలిస్తే ఉలిక్కిపడతారు

తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపేజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది.ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మాండ్" లోనూ సమంత తన టనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుందిఇకపోతే సమంత–రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.



# ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అక్కినేని నాగార్జున

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఏఐ సాయంతో తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు క్రియేట్ చేస్తున్నారని వాటితో పలు వెబ్ సైట్స్‌లలో బిజినెస్ చేస్తున్నారని ఇలాంటి పనులను వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలని నాగార్జున తన పిటిషన్‌లో కోరారు. ఇంతకుముందు ఇలాంటి విషయం మీదే బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.నాగార్జున తరపున పిటిషనర్ హైకోర్టులో వాదిస్తూ.. ఏఐ సాయంతో నాగార్జున పోర్నోగ్రఫీ కంటెంట్, లింక్స్ క్రియేట్ చేశారని కోర్టుకు వెల్లడించారు. టీ షర్టులపై ఆయన ఫోటో ముద్రించి బిజినెస్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి పనులపై వెంటనే చర్యలు తీసుకుని నాగార్జున వ్యక్తిగత హక్కులను కాపాడాలని పిటిషన్‌లో కోరారు. అంతేగాకుండా నాగార్జున ఏఐ వీడియోలు క్రియేట్ చేసిన దాదాపు 14 వెబ్ సైట్స్‌ని వాటికి సంబంధించిన లింక్స్‌ని తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం నాగార్జున వ్యక్తిగత



# బిగ్ బాస్ 9 ప్రియాశెట్టి నటించిన సినిమా ఏదో తెలుసా



బిగ్ బాస్ సీజన్ 9 సక్సెస్ ఫుల్‌గా కంటిన్యూ అవుతుంది. ఇప్పటికే బిగ్ బాస్ సీజన్9 ప్రారంభమై రెండు వారాలు పూర్తైన విషయం తెలిసిందే. అయితే ఈ సారి బిగ్ బాస్ హౌజ్‌లోకి సెలబ్రిటీలతో పాటు, కామనర్స్ కూడా వెళ్లిన విషయం తెలిసిందే. కామనర్స్‌లో ప్రియా శెట్టి ఈ మధ్య చాలా ట్రోల్ అవుతుంది. అగ్ని పరీక్షలో తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈ చిన్నది హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత మాత్రం తన మాటతీరుతో కాస్త నెగిటివిటీ సంపాదించుకుంటుంది.ఈ మధ్య సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఈ బ్యూటీకి సంబంధించిన అనేక వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రియా శెట్టికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. అది ఏమిటంటే? హౌజ్‌లో కామనర్‌గా అడుగు పెట్టిన ప్రియా శెట్టి ఓ సినిమాకు ఆడిషన్ ఇవ్వడమే కాకుండా, ఓ స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిందంట. కానీ చివరి నిమిషంలో ఆ సినిమాలో మీడియాలో ఎక్కడ చూసిన ఈ బ్యూటీకి సంబంధించిన అనేక వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రియా శెట్టికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. అది ఏమిటంటే? హౌజ్‌లో కామనర్‌గా అడుగు పెట్టిన ప్రియా శెట్టి ఓ సినిమాకు ఆడిషన్ ఇవ్వడమే కాకుండా, ఓ స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిందంట. కానీ చివరి నిమిషంలో ఆ సినిమాలో నటించే ఛాన్స్ మిస్ చేసుకుందంట. ఇంతకీ ఆ హీరో ఎవరంటే.టాలీవుడ్ స్టార్ , రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన పెళ్లి చూపులు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ టాలీవుడ్ స్టార్ హీరోగా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయితే విజయ్ చాలా సినిమాలు చేసిన విషయం తెలిసిందే, అందులో కొన్ని హిట్స్ అందుకుంటే మరికొన్ని ఫ్లాప్ అయ్యాయి. అయితే ఆయన నటించిన సినిమాల్లో డియర్ కామ్రేడ్ మూవీ ఒకటి.టాలీవుడ్ స్టార్ , రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన పెళ్లి చూపులు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ టాలీవుడ్ స్టార్ హీరోగా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయితే విజయ్ చాలా సినిమాలు చేసిన విషయం తెలిసిందే, అందులో రోజుల పాటు ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొన్నదంట. అయితే ఈమె సినిమాలో చేస్తున్న విషయం తమ తల్లిదండ్రులకు చెప్పలేదంట.ఈ మూవీలో నటించేందుకు ప్రియాశెట్టి ఛాన్స్ కొట్టేసిందంట. విజయ్ దేవరకొండకు చెల్లి పాత్రలో నటించే అవకాశం వచ్చిందంట. దీంతో ఈ బ్యూటీ కొన్ని బాగా చేస్తుంది, సిస్టర్ లా చూసుకుంటాం అని చెప్పినా కూడా ప్రియా వాళ్ల పేరెంట్స్ తనను షూటింగ్‌కు పంపలేదంట.అలా డియర్ కామ్రేడ్ మూవీలో అవకాశాన్ని మిస్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇందులో నిజం ఎంత ఉందో తెలియదు కానీ ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.ఒకరోజు ఈ విషయం తెలుసుకున్న వారు, షూటింగ్ వద్దూ.. ఏం వద్దూ అంటూ తనను షూటింగ్ స్పాట్ నుంచి ఇంటికి తీసుకెళ్లారంట. చిత్ర యూనిట్ బాగా చేస్తుంది, సిస్టర్ లా చూసుకుంటాం అని చెప్పినా కూడా ప్రియా వాళ్ల పేరెంట్స్ తనను షూటింగ్‌కు ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.ఇక ప్రియాకు సినిమాలంటే చాలా ఇష్టం అంట. సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్ అగ్నిపరీక్షలోకి వెళ్లి, తన ఆటతీరు, మాటతీరుతో ఆడియన్స్‌ను మెప్పించి హౌజ్‌లోకి అడుగు పెట్టింది. కానీ తన మాటతీరుతో ఈ బ్యూటీ హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత చాలా నెగిటివిటీ మూటగట్టుకుంటుంది.ఇక ప్రియాకు సినిమాలంటే చాలా ఇష్టం అంట. సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్ అగ్నిపరీక్షలోకి వెళ్లి, తన ఆటతీరు, మాటతీరుతో ఆడియన్స్‌ను మెప్పించి హౌజ్‌లోకి అడుగు పెట్టింది. కానీ తన మాటతీరుతో ఈ బ్యూటీ హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత చాలా నెగిటివిటీ మూటగట్టుకుంటుంది.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794